వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

సోమవారం 11, డిసెంబర్ 2023 | 16 పేజీలు


## రాష్ట్రంలో అడవులు, పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తా



### మంత్రి కొండా సురేఖ

ప్రభాతవార్త- సుబేదారి:


రాష్ట్రంలో అడవులు, పర్యావరణ రక్షణకు, పచ్చదనం మరింతగా పెంచేందుకు కలిసి కట్టుగా పనిచేస్తామని మంత్రి కొండా సురేఖ అన్నారు. రాష్ట్ర పర్యవరణ, దేవాదాయ శాఖ మంత్రిగా సోమవారం కొండా సురేఖ బాధ్యతలు చేపట్టనున్నారు. సచివాలయం

16లో...

## హన్మకొండలో పేట్రేగిపోతున్న....

# భూకబ్జాదారులు

9 పేజీలో...



- హంటర్ రోడ్డు జూపార్కు ముందు కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాలు
- మొద్దు నిద్రలో రెవిన్యూ అధికారులు
- హన్మకొండ కలెక్టర్ గారు జర చూడండి...

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:

ఓరుగుల్ల నగరంలో ప్రభుత్వ అసైన్డ్ విలువైన స్థలాలను అధికారుల అండతో భూకబ్జాదారులు ఆక్రమణ చేసి నిర్మాణాలు చేపట్టడం శరామామూలైంది. ఎన్నికల వేళ అధికారులు బిజీగా ఉండటం అదునుగా చూసినా కబ్జాదారులు హన్మకొండ న్యూశాయంపేట రెవిన్యూ పరిధిలోని హంటర్‌రోడ్డు పక్కనే గల జూపార్కు ముందు ప్రభుత్వ అసైన్డ్ గుట్ట భూములను తవ్వి రాత్రికి రాత్రే షెడ్లు నిర్మిస్తున్నప్పటికి రెవిన్యూ అధికారులు కల్లులేని కబోదుల్లాగా చూసి చూడనట్లు వ్యవహరించంపై హన్మకొండ నగరంలో సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వివరాల్లోకి వెళితే న్యూశాయంపేట రెవిన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 940లో హంటర్ రోడ్డుకు ఆనుకొని ఉన్న గుట్టను తొలిచి గత 9 సంవత్స రాల క్రితం స్థానిక ఎమ్మెల్యేల అండదండలతో కోట్ల రూపాయల భూమిని కబ్జా చేసి ఆక్ర మించుకొని షెడ్లు నిర్మించు కున్నారు. జ్ఞాన మందిరం పేరుతో స్వచ్ఛంద సంస్థ

వివరాలు 2 లో..

## జిల్లా ఏర్పడిన నుండి ఇప్పటి వరకు మారని...

# అధికారులు

- నూతన ప్రభుత్వం రాకతో అధికారుల్లో టెన్షన్
- ప్రక్షాళనకు కసరత్తు చేస్తున్న ప్రభుత్వం



2 లో..

మహబూబాబాద్,డిసెంబర్10,ప్రభాతవార్త

ఇటీవల జరిగిన ఎన్నికల్లో రాష్ట్రంలో నూతన ప్రభుత్వం కొలువుదీరడంతో అధికారుల్లో టెన్షన్ మొదలైంది. రాష్ట్రం ఏర్పడిన తర్వాత జిల్లాల విభజనలో భాగంగా 2016లో మహబూబాబాద్ జిల్లాకేంద్రంగా ఏర్పడింది. అయితే ఆనాటి నుండి నేటి వరకు జిల్లాలో కొన్ని శాఖలల్లో అప్పటి అధికారులే కొనసాగుతున్నారు. రాజకీయఅండదండలతోనే ఇప్పటి వరకు వారు అదే స్థానంలో కొనసాగుతున్నారని వారికి ఇప్పటి వరకు ఎలాంటి బదిలీలు జరుగలేదని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇప్పుడు అధికార ప్రభుత్వం మారడంతో వారిలో ఆందోళన మొదలైందని గుసగుసలు వినిపిస్తున్నాయి. అయితే కొన్నిశాఖలు, లా అండ్ ఆర్డర్‌కు చెందిన అధికారులు మాత్రం రాజకీయ నాయకుల పలుకుబడితో జిల్లాలోనే చెలామణి అవుతున్నారని వారికి ఇప్పుడు బదిలీలు తప్పవని ప్రజలు

## పాలకుర్తి ప్రజల రుణం...

# తీర్చుకోలేం

పాలకుర్తి విజయోత్సవ సభలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

16లో..



- అత్తా కోడళ్లం మాత్రమే కాదు.. పాలకుర్తి సమ్మక్క సారలమ్మలం..!
- పాలకుర్తి ప్రజలకు నిజమైన స్వాతంత్ర్యం వచ్చింది..!!
- పాలకుర్తి గడ్డ చైతన్యం.. పౌరుషాలకు అడ్డా..
- జరిగిన అభివృద్ధికి మించిన అభివృద్దిని ఐదేళ్లలో చేసి చూపిస్తాం

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

పాలకుర్తి ప్రజలకు నిజమైన స్వాతంత్ర్యం ఇప్పుడు వచ్చిందని, మేము అత్తాకోడళ్లం మాత్రమే కాదని, పాలకుర్తి సమ్మక్క సారలమ్మ లం అని ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి ఝాన్సీ రెడ్డి అన్నారు. పాలకుర్తిలో నిర్వహించిన విజయోత్స వ సభకు వెళ్లుతున్న ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి, ఝాన్సీ రెడ్డిలకు ప్రజలు అడు గడుగునా జననీరాజనంతో ఘనంగా స్వాగతం పలి కారు. లింగాల ఘనపురం మండలం నెల్లుట్ల నుంచి పాలకుర్తి, తొర్రూరు వరకు వందలాది వాహనాలు, ద్విచక్ర వాహనాలతో భారీ కాన్వాయ్‌తో ర్యాలీగా తరలివెళ్లారు. మొదటగా పాలకుర్తి మండలకేంద్రంలోని స్వయంభూ శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయం చేరుకోగా ఆలయ

## స్థానిక సమరానికి...

# సై

2 లో..



- ఎన్నికలకు సన్నద్ధం కావాలని ఎన్నికల సంఘం పిలుపు
- గ్రామాల్లో వేడెక్కుతున్న రాజకీయం
- జనంతో మమేకమవుతున్న స్థానిక నాయకులు

పరకాల- ప్రభాతవార్త:

స్థానిక సమరానికి సన్నద్ధం కావాలని ఎన్నికల సంఘం నుంచి యంత్రాంగానికి ఆదేశాలు అందడంతో గ్రామాల్లో మరో మారు రాజకీయం వేడెక్కనుంది. అసెంబ్లీ ఎన్నికలు ముగిసి వారం రోజులు కూడా

# స్థానిక సమరానికి సై

**మొదటి పేజీ తరువాయి :**

కూడా కాలేదు. రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి నిలిచి తమ సత్తా చాటుకోవాలనే ఆలోచనలో ఉన్నారు. ఈ క్రమంలో స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని యంత్రాంగం సన్నద్ధ మవు తుండడంతో పల్లె, పట్టణ ప్రాంతాల్లో మరో మారు రాజకీయం వేడెక్కనుండి. అసెంబ్లీ ఎన్నికల వేడి నుంచి బయటపడక ముందే స్థానిక సంస్థల వేడి రాజు కుంటుండడంతో ఎక్కడ చూసినా ఇదే చర్చ కొన సాగుతంది. స్థానిక సంస్థల్లో పోటీ చేసే నాయ కులు ఇప్పటి నుంచే పల్లెల్లో ప్రజలను అన్న య్య, తమ్ముడు, అక్కా చెల్లెమ్మ అంటూ వరు సలతో అంతా కుశలమేనా అంటూ వారి యో గక్షేమాలు అడిగి తెలుసుకుంటున్నారు. నియోజక వర్గంలో ఆరు మండలాల్లో 110 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. గ్రామ పంచాయతీల సర్పంచ్ల పదవీకాలం వచ్చే ఏడాది జనవరి 31తో ముస్తుంది. దీంతో ఎన్నికలపై యంత్రాంగం దృష్టి సారించింది. ఇదిలా ఉంటే జడ్పిటిసి ఎంపిటిసి సభ్యుల పదవీకాలం కూడా జూన్‌లో ముగియనుంది. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు యంత్రాంగం సిద్ధమవుతుంది. ఓటర్ల జాబితా రూపొందించడం, తదితర వ్యవహారాలపై దృష్టి సారించనుంది. ఈ క్రమంలో స్థానిక సంస్థల్లో సర్పంచ్, ఎంపిటిసి, జడ్పిటిసి సభ్యునిగా పోటీ చేయాలనే ఆలోచనలో ఉన్న నాయకులు మరోమారు ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు ఇప్పటి నుంచే రాజకీయ వ్యూహ రచనలు చేసుకుంటున్నారు. గ్రామాల్లో కూలీ పనులు ముగించుకొని జనం ఖాళీగా ఉన్న సమయంలో ఒక చోట చేరడంతో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలపై చర్యలు కొనసాగించడం ప్రారంభి ంచారు. పదవి ఆకాంక్షతో పోటీలో నిలిచే అభ్యర్థులు ఇప్పటి నుంచే స్థానిక రాజకీయాల పట్ల ఆసక్తి చూపుతున్నారు. ఆర్థిక పరంగా సొమ్ములు సమకూర్చుకునేందుకు దృష్టి సారిస్తున్నారు. బంధుమిత్రులకు సంబంధించిన వివాహాది శుభ కార్యవక్రమాలతో పాటు, గ్రామంలో ఏ పంక్షన్లు జరిగినా హాజరవుతూ జనంతో మమేకమవుతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా ఆయా పార్టీలు పరోక్షంగా తమకు అనుకూలమైన వారిని ఆర్థికంగా బలమైన వారిని గెలిపించుకునేందుకు పావులు కదుపుతున్నారు. గ్రామాల్లో బలమైన నాయకత్వం ఉంటేనే భవిష్యత్‌లో ఆయా రాజకీయ పార్టీలకు కొండంత అండగా ఉంటారని రాజకీయ పక్షాల నాయకులు సమాలోచనలు చేస్తున్నారు. ఏదేమైనా ఎన్నికల ఫలితాలు వెలువడి, అధిక సీట్లు గెలుపొంది అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు కావడంతో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలనే ఆలోచనలో యంత్రాంగం ఉంది. అందుకు న్యాయపరంగా ఎలాంటి సమస్యలు లేకుండా న్యాయపరమైన అడ్డంకులను ఎదుర్కొనేందుకు ఎన్నికల సంఘం కార్యచరణతో ముందుకు కొనసాగనుంది.

## జిల్లా ఏర్పడిన నుండి ఇప్పటివరకు మారని అధికారులు

ఇటీవల జరిగిన ఎన్నికల్లో రాష్ట్రంలో నూతన ప్రభుత్వం కొలువు దీరడంతో అధికారుల్లో టెన్షన్ మొదలైంది. రాష్ట్రం ఏర్పడిన తర్వాత జిల్లాల విభజనలో భాగంగా 2016లో మహబూబాబాద్ జిల్లాకేంద్రంగా ఏర్పడింది. అయితే ఆనాటి నుండి నేటి వరకు జిల్లాలో కొన్ని శాఖల్లో అప్పటి అధికారులే కొనసాగుతున్నారు. రాజకీయఅండదండలతోనే ఇప్పటి వరకు వారు అదే స్థానంలో కొనసాగుతున్నారని వారికి ఇప్పటి వరకు ఎలాంటి బదిలీలు జరుగలేదని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇప్పుడు అధికార ప్రభుత్వం మారడంతో వారిలో ఆందోళన మొదలైందని గుసగుసలు వినిపిస్తున్నాయి. అయితే కొన్నిశాఖలు, లా అండ్ ఆర్డర్‌కు చెందిన అధికారులు మాత్రం రాజకీయ నాయకుల పలుకుబడితో జిల్లాలోనే చెలామణి అవుతున్నారని వారికి ఇప్పుడు బదిలీలు తప్పవని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇప్పటికే కొంతమంది అధికారులు ప్రయత్నాలు చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఏండ్లతర బడి అధికారులు బదిలీ కాకుండా ఉండడం వలన సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ప్రజలు అంటున్నారు. గత ప్రభుత్వంలో అణిచి వేతకు గురైన అధికారులకు ఇప్పటికైనా మోక్షం కలుగుతుందో లేదో తెలియాల్సి ఉంది. అయితే కొత్తవారిని నియమిస్తారా లేదా అనేది తెలియాలంటే కొన్నిరోజులు వేచిచూడాల్సిందే.

# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**– మహాలక్ష్మి, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాలు ప్రారంభం**

*హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 10 ప్రభాతవార్త*



కాంగ్రెస్ ప్రభుత ్వం ప్రవేశపెట్టిన నూతన పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి అన్నారు. ఇరిగేషన్, పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాలమేరకు ప్రభుత ్వం ప్రవేశపెట్టిన మహిళలకు ఉచిత బస్సు మహాలక్ష్మి పథకాన్ని స్థానిక కొత్తబసా ్టండ్ ఆవరణలో, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రభుత్వ ఆస్పత్రిలోవారు ఆదివారం ప్రారంభించారు. ఈ సంద ర ్భంగా వారు మాట్లాడుతూ నిత్యం వివిధ వృత్తులరీత్యా ఇతర ప్రాంతాలకు వెళ్లే మహిళలకు వ్యయప్రయాసలు లేకుండా ఉచిత బస్‌సౌకర్యం కలి ్పంచడంతో మహిళల్లో ఆనందం నెల కొందన్నారు. అదే విధంగా రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకంకింద ఉన్న పరిమితి రూ.5లక్షల నుంచి ఇపుడు రూ.10 లక్షలకు పెంచడం జరిగిందని ఇది పేదలకు మరింత ఆరోగ్య సేవలు అందిం చేందుకు ఎక్కువగా ఉపయో గపడు తుందన్నారు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలను త్వరలోనే అమలు చేస్తారని తెలిపారు. ఈ కార్య క్రమంలో తహసిలా ్దర్ నాగార్జునరెడ్డి, ఆస్పత్రి సూపరిండెంట్ కరణ్ కుమార్, పిసిహెచ్‌ఎస్ వెంకటేశ్వర్లు, డాక్టర్లు కళ్యాణచక్రవర్తి, రవి, ఎంపిపి గూడెపు శ్రీనివాస్, పార్వతి కొండానాయక్, మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, పట్టణ కాం గ్రెస్‌పార్టీ అధ్యక్షుడు, తన్నీరు మల్లికార్జున్, సాముల శివారెడ్డి, కౌన్సిలర్లు కోతి సంపత్‌రెడ్డి, సతీష్, గాయత్రి భాస్కర్, నాయకులు

## ఎమ్మెల్యే గెలుపుతో మహా అన్నధానం

*పెద్దవంగర, డిసెంబర్10, ప్రభాతవార్త*



మండలంలోని రామ చంద్రు తండాగ్రా మంలో కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు జాటోతు వెంకన్న ఆధ్వ ర్యంలో తన సొంత ఖర్చులతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన సందర్భంగా ఆదివారం మహా అన్నదానం నిర్వహించారు. పాలకుర్తి ఎమ్మెల్యేగా యశస్వినిఝాన్సీ రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిచిన సందర్భంగా ఆనందంగా సంతోషంగా ఉందని ఈ సందర్భంగా ప్రజలను పిలిచి అన్నదానం ఏర్పాటుచేసినట్లు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే బడుగుబలహీన వర్గాల ప్రజలకు సామాజిక న్యాయం జరుగుతుందని అన్నారు. రాష్ట్రంలో సిఎం రేవంత్‌రెడ్డి, పాలకుర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే యశస్వినిరెడ్డితోనే గ్రామాల అభివృద్ధి సాద్యం అన్నారు. ఈ కార్యక్రమంలో జాటోతు సోమాని, జాటోతు చందు, పానుగోతు దస్రు, పాప, చందర్, బోడియా, మంగు, రాజు, రాములు, లకావత్ భాగ్య తదితరులు పాల్గొన్నారు.

## ఫెలోషిప్ అవార్డు అందుకున్న ఉపాధ్యాయుడు

*గూడూరు, డిసెంబర్ 10, ప్రభాతవార్త*



మండలంలోని పాటిమీదిగూడెం పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న ఏపూరు గ్రామానికి చెందిన వాంకుడోతు గోపినాథ్ బిఆర్ అంబేద్కర్ నేషనల్ ఫెలోషిప్ అవార్డు అందుకున్నాడు. భారతీయ దళిత సాహిత్య అకాడమీ న్యూఢిల్లీ వారి నుండి ఆయన ఈ అవార్డు అందుకున్నారు. ఈమేరకు ఆదివారం అక్కడ నిర్వహించిన కార్యక్రమంలో అకాడమీ నేషనల్ ప్రసిడెంట్ డాక్టర్ ఎస్‌పి సుమనక్షర్ చేతుల మీదుగా గోపనాథ్‌కు ఈ అవారు అందజేసారు. ఒక్కరు మారిన చాలు సంస్థను స్థాపించి మండలంలో పలు సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న గోపినాథ్ మూడు మాసాల క్రితమే ఈ అవార్డుకు ఎంపిక కాగా ఆదివారం సంస్థ నుండి దానిని అందుకున్నట్లు గోపినాథ్ తెలిపారు.

## ఎహెచ్‌ఎస్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

*గూడూరు, డిసెంబర్ 10, ప్రభాతవార్త*

మండలంలోని సీతానాగారం గిరిజన ఆశ్రమోన్నత పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థులు సందడి చేసారు. ఆ పాఠశాలలో 2003 విద్యాసంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు ఆదివారం పాఠశాల ప్రాంగణంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. పలు ప్రాంతాల నుండి తరలివచ్చిన విద్యార్థులు ఆశ్రమ పాఠశాల వేదికగా కలుసుకొని పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. తమకు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులను పిలిపించుకొని వారిని సన్మానించి తమ గురుభక్తిని చాటుకున్నారు.

## కెసిఆర్ కోసం పూజలు

*గంగారం, డిసెంబర్ 10, ప్రభాతవార్త*



తొంటికి గాయమై ఆసుపత్రిలో చికత్స పొందుతున్న రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ త్వరగా కోలుకోవాలని మండలంలోని కోమట్లగూడెం కోదండ రామాలయంలో బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు పూజలు నిర్వహించారు. ఈమేరకు ఆదివారం ఆ పార్టీ నాయకులు కోదండ రామాలయానికి చేరుకొని ఆలయ పూజరితో ప్రత్యేక పూజలు, అర్చనలు చేయించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గొగ్గెల సుగుణలక్ష్మయ్య, ఢిల్లీ సాగర్, సుధాకర్, దుర్గం సాంబయ్య, దుర్గం నారాయణ, వనం యాకాంబ్రం, జనగం రవి పాల్గొన్నారు.

## సామూహిక శ్రీ అనఘా వ్రతం

*కేసముద్రం, డిసెంబర్ 10, ప్రభాతవార్త*

కేసముద్రంలోని శ్రీరామ మందిరంలో ఆదివారం శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానందస్వామి భక్తులు సామూహిక శ్రీ అనఘా వ్రతం నిర్వహించారు. ఈ సందర్భంగా గణపతి సచ్చిదానంద ఆశ్రమం, వరంగల్ తెలంగాణ దత్త ప్రచారకర్త మైసూరు ఆశ్రమ పీఠంకు చెందిన రాజేంద్రప్రసాద్ వ్రతాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వ్రత విశిష్టతను భక్తులకు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం దత్త భక్తులు తొనుపునూరి వెంకటేశ్వర్లు, డాక్టర్ కె చంద్రశేఖర్, మడూరు లింగమూర్తి, డాక్టర్ యాకాంతం, లేగల విజయభాస్కర్‌రెడ్డి, కొప్పుల శంకర్, యు వంశీ, విజయ్, రాజ్‌కుమార్, బోల్లోజు వీరన్న, శీలం శ్రీనివాస్, పంకజ్, వాసు, మాతృమండలి సభ్యులు పాల్గొన్నారు.

## బాలిక వైద్యం కోసం సాయం

*గూడూరు, డిసెంబర్ 10, ప్రభాతవార్త*

గత కొంత కాలంగా అనారోగ్యంతో భాధపడుతున్న గూడూరులోని శివాలయ పూజారి సతీష్‌పాండే కూతురు శ్రీజ వైద్యం కొరకు గూడూరు పిఎసిఎస్ చైర్మన్ చల్ల లింగారెడ్డి రూ.15వేల ఆర్థికసాయమందించారు. వేరే రాష్ట్రం నుండి వలస వచ్చి ఉపాధి కొరకు పూజారిగా ఇక్కడ ఉంటున్న సతీష్‌పాండే కూతురు గత కొంత కాలంగా అంతుచిక్కని వ్యాధితో భాధపడుతున్న క్రమంలో దానిని నయం చేయించుకునేందుకు ఖరీదైన వైద్యం అవసరం పడింది. స్వల్ప వేతనంపై పని చేస్తున్న పూజారికి ఇది తలకు మించిన భారం కావడంతో అతని కుటుంబాన్ని ఆదుకోవాలని శివాలయ కమిటి ప్రతినిధులు దాతలకు పిలుపునిచ్చిన నేపథ్యంలో పలువురు స్పందిస్తున్నారు. ఈ క్రమంలో ఆదివారం పిఎసిఎస్ చైర్మన్ లింగారెడ్డి కూడా తన వంతు సాయంగా నగదు అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలిక వైద్యం కొరకు ప్రభుత్వం నుండి కూడా సాయమందించేందుకు ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రవీందర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి, కన్నబోయిన వెంకన్న, రాచమల్ల యాకయ్య, అన్న వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# కట్టయ్యపల్లిలో పలువురి ఇళ్లలో చోరి

**చెన్నారావుపేట, డిసెంబర్ 10, ప్రభాతవార్త**

కొంత మంది గుర్తు తెలియని వ్యక్తులు పలువురి ఇండ్లలో దొంగతనానికి పాల్పడిన సంఘటన మండలంలోని కట్టయ్యపల్లి గ్రామంలో శనివారం అర్ధరాత్రి నెలకొంది. బాధితుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. కట్టయ్యపల్లిలో బోగోజు రమేష్ ఇంట్లో చొరబడి 16 గ్రాముల బంగారం, 600 గ్రాముల వెండి, నగదు రూ.20000 ఎత్తుకెళ్లారన్నారు. అలాగే సూర విజయ ఇంట్లో బీరువాను ధ్వంసం చేశారన్నారు. హంస కుమారస్వామి ఇంట్లోకి చొరబడి బీరువాను తెరిచి నగదు రూపాయలు 7వేలతో పాటు. 9 తులాల వెండి తీసుకెళ్లారన్నారు. కాగా కాటి శ్రీనివాస్ ఇంట్లో 12 తులాల వెండి 24 గ్రాముల బంగారంతో పాటు నగదు రూపాయలు 47వేలు ఎత్తుకెళ్లారన్నారు. రాత్రికి రాత్రే ఇండ్లలో చొరబడి వారు దొంగతనాలకు పాల్పడ్డారన్నారు.



**- క్లూస్ టీం సందర్శన..**

విషయం తెలుసుకున్న ఎస్ఐ తోట మహేందర్ క్లూస్ టీమ్‌తో ఘటన స్థలానికి చేరుకున్నారు. ఎవరెవరి ఇండ్లలో పోయిన వస్తువులు, నగదు ఎంత మేరకు పోయిందో నమోదు చేసుకొని టీమ్ సభ్యులతో విచారణ జరిపించారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మహేందర్ తెలిపారు. పలువురు ఇండ్లలో వరుస దొంగతనాలు జరగడంతో స్థానికులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.

# ట్రాక్టర్ బోల్తాపడి వ్యక్తి మృతి

**తరిగొప్పుల, డిసెంబరు 10 ప్రభాతవార్త :**



ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తాపడి వ్యక్తి మృతిచెందిన సంఘన శనివారం రాత్రి తరిగొప్పుల మండలపరిధిలో చోటుచేసుకుంది. ఎస్ఐ దూదిమెట్ల నరేష్ తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని మాన్‌సింగ్‌తండా శివారు బాల్య భూక్యతండాకు చెందిన భూక్య చందునాయక్(28) తన బావ జాలుబాయ్ తండా సభవట్ తిరుపతి ట్రాక్టర్‌ను సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో భాగుచేయించుకుని తిరిగి వస్తున్న క్రమంలో జాలు బాయి తండా నుంచి మాన సింగ్ తండా మార్గమధ్యలో అదుపుతప్పి బోల్తాపడింది ఈఘటనలో ట్రాక్టర్ నడుపుతున్న భూక్యచందు ప్రమాదశవశాత్తు ట్రాక్టర్ కింద పడడంతో తలకు తీవ్రగాయాలై స్పృహకోల్పో యాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు భూక్యచందును జనగామ జిల్లా ఆస్పత్రికి తరలించగా వైద్యులు పరీక్షించి మృతిచెందినట్లు ధ్రువీకరించినట్లు తెలిపారు. మృతుడు చందునాయక్ భార్య జ్యోతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## ఇచ్చిన హామీ నిలబెట్టుకోవడం సిఎం రేవంత్ రెడ్డికే సాధ్యం

**- పెద్దపల్లి బస్టాండ్ ప్రాంగణంలో లాంఛనంగా మహాలక్ష్మి పథకం ప్రారంభించిన ఎమ్మెల్యే చింతకుంట విజన్న**

పెద్దపల్లి, ప్రభాతవార్త.



రాష్ట్రంలో మహిళల సాధికారతకు పెద్దపీట వేయాలని, ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన మహాలక్ష్మి పథకాన్ని ఇచ్చిన మాటకు కట్టుబడి ఆదివారం పెద్దపల్లి బస్టాండ్ ప్రాంగణంలో మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు లాంఛనంగా ప్రారంభిం చారు. అనంతరం ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు ఆర్టీసీ బస్సులో మహిళలతో కలిసి ప్రయాణించారు. ఏవైతే మ్యాని ఫెస్టోలో పొందుపరిచిన ఆరు గ్యారెంటీ పథకాల అమలుకై తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఎఐసిసి మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా మహిళల కోసం ప్రత్యేకంగా ఉచిత బస్సు ప్రయాణం అమలు చేశారని ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం ఎంతో సంతోషకరంగా ఉందని ఎమ్మెల్యే విజయ రమణా రావుతో పేర్కొన్నారు. అంతేగాకుండా పేద మధ్య తరగతి తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబాలకు ఆరోగ్యశ్రీ పథకం కింద 10లక్షల రూపాయలు వైద్య ఖర్చులను ప్రభుత్వమే భరిస్తుందని అన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం అందించేందుకు నూతన ప్రభుత్వం అమలుకు కృషి చేస్తుందని చింతకుంట విజయ రమణా రావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి యాట దివ్య రెడ్డి, మహిళా అధ్యక్షురాలు ఈర్ల స్వరూప, మహిళా కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

### సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన టిజెఎస్ నాయకులు



**నర్సంపేట, డిసెంబర్ 10, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్‌రెడ్డిని ఆదివారం టిజెఎస్ నాయకులు జూబ్లిహిల్స్‌లోని తన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయనను కలిసిన వారిలో టీజేఎస్ అధినేత ప్రొ.కోదండరాం, టిజెఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రొ.పీఎల్వీ విశ్వేశ్వరరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బైరి రమేష్, యువజన సమితి రాష్ట్ర అధ్యక్షుడు సలీంపాషా, వరంగల్ జిల్లా అధ్యక్షుడు షేక్ జావిద్ తదితరులు ఉన్నారు.

### చికిత్సపొందుతూ వ్యక్తి మృతి

**బచ్చన్నపేట, డిసెంబరు 10 ప్రభాతవార్త :**



రోడ్డుప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ ఓ వ్యక్తి మృతిచెందిన సంఘటన బచ్చన్నపేటలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బచ్చన్నపేట గ్రామానికిచెందిన బోడకుంటి అంజయ్య(65) హైదరాబాద్‌లో నివాసం ఉంటూ జీవనం సాగిస్తున్నాడని, అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా బచ్చన్నపేటకు వచ్చి ఈనెల 6వ తేదీన ఆలేరుకు వెళ్లే రహదారిలో ద్విచక్రవాహనంపై వెళ్లుతుండగా అంజయ్యను ట్రాక్టర్ కేజీవీల్ తాకి తీవ్రంగా గాయపడగా వెంటనే జనగామ జిల్లా ఆస్పత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన చికిత్సకోసం హైదరాబాద్ గాంధీ ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు. ఆస్పత్రిలో చికిత్సపొందుతున్న అంజయ్య ఆదివారం తెల్లవారుజామున మృతిచెందాడు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సతీష్ తెలిపారు. మృతుడు అంజయ్యకు భార్య, పిల్లలు ఉన్నారు. మృతుడి కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్సీ బోడకుంటి వెంకటేశ్వర్లు పరామర్శించారు.

# కాంగ్రెస్ పార్టీ రైతులకు భరోస కల్పిస్తుంది



**సిరిసిల్ల టౌన్,ప్రభాతవార్త ః**

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హమిలను అమలు చేయడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం సిరిసిల్ల కాంగ్రెస్ పార్టి కార్యలయంలో నిర్వహించిన సమావేశంలో ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అన్ని గ్యారంటిలను అమలు చేయడంలో చిత్త శుద్ధి ఉందని అన్నారు.కాంగ్రెస్ పార్టీ మహిలకు ఉచిత బస్సు,ఆరోగ్య శ్రీలో 10లక్షల వైద్య ఖర్చులకు సహయం అందించడం జరుగు తుందని అన్నారు. రైతులకు భరోసా కాంగ్రెస్ పార్టీ కల్పించడం జరుగు తుందని అన్నారు. 2లక్షల రుణ మాపి, 3లక్షలు వడ్డి లేని రుణం అందించడం జరుగుతుందని అన్నారు.ప్రభుత్వం వచ్చి రెండు రోజులలోనే 2 గ్యారంటిలను అమలు చేయడంతో గత ప్రభుత్వ నాయకులకు జిర్ణంచుక లేక పోతున్నారని అన్నారు. మెనిపెస్టోతొ పాటు గ్యారింటిలను అమలు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్,మాజి జిల్లా అధ్యక్షుడు నాగుల సత్యనారయణ,గడ్డం నర్సయ్య, కామని వనిత,స్వరుప, చందన, వేంకటరమణ, వైద్యశివప్రసాద్, మ్యాన ప్రసాద్,దేవదాస్, ప్రశాంత్,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులు హక్కుల సాధన కోసం ఉద్యమించాలి

**-టిఎన్‌జిఓస్ జిల్లా అధ్యక్షుడు రవికుమార్**





అడ్డూరి దశరథ

**చిట్యాల, డిసెంబర్ 10, ప్రభాతవార్త**

ఉద్యోగులంతా హక్కుల సాధన కోసం ఉద్యమించాలని టిఎన్జీఓస్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు బూరుగు రవికుమార్, ములుగు జిల్లా అధ్యక్షుడు జ్ఞానేశ్వర్ సింగ్‌లు అన్నారు. మండలకేంద్రంలోని రైతు వేదికలో టిఎన్జీఓస్ చిట్యాల, టేకుమట్ల, మొగుళ్లపల్లి మండలాల పరిధిలోనీ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. టిఎన్జీఓస్ జిల్లా కోశాధికారి అడ్డూరి దశరథ రామారావు ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా నూతన కమిటీని నియమించారు. అధ్యక్షునిగా అడగానీ సాంభశివ రావు (పంచానయతీ కార్యదర్శి), ప్రధాన కార్యదర్శిగా ఎం.నరమణ కుమార్(ఏఈఓ చిట్యాల), ఉపాధ్యక్షునిగా ఎం.నాగరాజు(ఏఈఓ మొగుళ్లపల్లి), సహాయ కార్యదర్శిగా కృష్ణారెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎల్.సునంద రెడ్డి, అంబటి దేవేందర్, ప్రచార కార్యదర్శిగా రవి కుమార్, కార్యవర్గ సభ్యులుగా రాజశేఖర్, ఎం.రవీందర్, ఏ.భిక్షపతి, పృథ్వీరాజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి దశరథ రామారావు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు జంజిరాల తిరుపతి, రాజు, సాయి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

కాటారం వార్త

## దశదిన కర్మలో పాల్గొన్న జడ్పీ ఫ్లోర్ లీడర్



**మహముత్తారం, డిసెంబర్ 10, ప్రభాతవార్త**

మండలంలోని మీనాజీపేట గ్రామానికి చెందిన మేకల సమ్మక్క ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆదివారం వారి దశదిన కర్మలో జడ్పీ ఫ్లోర్ లీడర్, జడ్పీటీసీ లింగమల్ల శారధ-దుర్గయ్య పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతురాలి ఆత్మశాంతి చేకురాలని వారికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈపరామర్శలో పింగిలి రవీంద్రారెడ్డి, పింగిలి మల్లారెడ్డి, మూడెత్తుల రాజు, ధాగం రమేష్, మోతుక్కూరు రాజు, మన్కుర్తి చందు, ఒడేటీ రాజేందర్ రెడ్డి, దినేష్ తదితరులు ఉన్నారు.

## విద్యుత్ వైర్లు తెగిపడి పాడి గేదె మృతి



**చిట్యాల, డిసెంబర్ 10, ప్రభాతవార్త**

మండలంలోని భావుసింగ్‌పల్లి గ్రామానికి చెందిన మెరుగు సదానందం అనే రైతు పాడి గేదె విద్యుత్ వైర్లు తెగిపడి మీదపడడంతో గేదె మృతి చెందినట్లు బాధితుడు తెలిపాడు. గ్రామానికి చెందిన సదానందం పాడి గేదెను మందలోకి తీసుకు వెళ్తున్న క్రమంలో విద్యుత్ వైర్లు తెగి గేదెపై పడ్డాయని, గేదె అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో తనకు చెందిన పాడి గేదె మృత్యువాత పడిందని, ఈ సంఘటనతో తనకు రూ.50వేల ఆస్తి నష్టం జరిగినట్లు బాధితుడు సదానందం తెలిపారు.

## ఎమ్మెల్యేను కలిసిన కాంగ్రెస్ నాయకులు

**చిట్యాల, డిసెంబర్ 10, ప్రభాతవార్త**

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావును కలిసిన మార్యద పూర్వకంగా కాంగ్రెస్ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. నూతనంగా ఎన్నికైన శాసనసభ్యుడు గండ్ర సత్య నారాయణ రావు సిఎం ప్రమాణ స్వీకారం కోసం హైదరాబాద్‌లో ఉండగా చల్లగరిగ, ముచినిపర్తి గ్రామాలకు చెందిన గుండెకారి శ్రీనివాస్, మెరుగు సంపత్, బండి రాజు, బాలగోని రమేష్ తదితరులు కలిసి పుష్పగుచ్ఛమిచ్చి అభినందనలు తెలిపారు.



## అపూర్వం.. పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**చిల్పూర్, డిసెంబరు 10 ప్రభాతవార్త :**

స్టేషన్‌ఘన్‌పూర్ మండలంలోని తాటికొండ గ్రామంలో చదివిన 1991-92 జిల్లా పరిషత్ ఉనననత పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థులు మండలకేంద్రంలని కేర్ కే ఆర్ గార్డెన్‌లో ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పూర్వ విద్యార్థులు తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. పూర్వ విద్యార్థుల సమ్మేళనం సందర్భంగా విద్యార్థులు పాటలు పాడుతూ ఆనందాన్ని వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థి వాకులమాల రాఘవాచర్య దంపతులు మహిళా పూర్వ విద్యార్థినిలకు కుంకుమ భరణిలు, విద్యార్థులకు వెంకటేశ్వరస్వామి లోగో ఉన్న కీచైన్లను ఉచితంగా అందచేశారు. అనంతరం పూర్వవిద్యార్థులకు బోధనచేసిన గురువులు సౌమిత్రి ధర్మచార్యులు, పద్మజ, శంకర్‌లింగం, కిష్టయ్య, సుదర్శన్లను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## అంకాల సోమయ్యకు ఘనసన్మానం



**దేవరుప్పుల, డిసెంబరు 10 ప్రభాతవార్త :**

దేవరుప్పుల మండలకేంద్రానికి చెందిన అంకాల సోమయ్య ఆదివారం పాలకుర్తిలోని శ్రీ సోమనాథ కళాపీఠం ఆధ్వర్యంలో లింగంపల్లి రామచంద్రం రచించిన జనగామ జిల్లా సాహిత్య చరిత్ర పుస్తకావిష్కరణ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో పాల్గొని దేవరుప్పుల తెలుగు ఉపన్యాసకులు, సామాజిక కవి, రచయిత శ్రీ అంకాల సోమయ్యను తెలంగాణ తొలి సాహిత్య అకాడమీ చైర్మన్ శ్రీ నందిని సిధారెడ్డి ఘనంగా సన్మానించారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**పాలకుర్తి, డిసెంబరు 10 ప్రభాతవార్త :**

పాలకుర్తి మండలకేంద్రంలోని జడ్పీ పాఠశాలలో 2000-01 సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థులు మండలకేంద్రంలోని వారు చదివిన పాఠశాల ఆవరణలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ ఆత్మీయత సమ్మేళనంలో చిన్ననాటి మిత్రులు ఒకే వేదికపై కలుసుకోవడంతో ఎంతో ఆనందంలో మునిగిపోయారు. చిన్ననాటి కబుర్లు చెప్పుకుంటు వారి క్షేమ సంగతులను పంచుకున్నారు. అనంతరం వారికి విద్యాబోధన చేసిన గురువులను పుష్పగుచ్ఛాలు అందించి శాలువాలతో ఘనంగా సన్మానించారు.



## కోటగుళ్లలో ములుగు ఎస్ఐ దంపతుల పూజలు



**గణపురం, డిసెంబర్ 10, ప్రభాతవార్త**

మండలకేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవానీ సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో కార్తీకమాస ఉత్సవాల్లో భాగంగా ఆదివారం ములుగు ఎస్ఐగా పని చేస్తున్న బండి రామకృష్ణ గౌడ్-మమత దంపతులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ ప్రాంగణంలోని గోశాల గోమాతలకు పండ్లను అందజేశారు. ఈసందర్భంగా ఆలయ అర్చకులు మునునూరు నరేష్ వారికి ఆశీర్వచనాలు, తీర్థప్రసాదాలను అందజేశారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం




**గణపురం, డిసెంబర్ 10, ప్రభాతవార్త**

గణపురం మండలకేంద్రానికి చెందిన మదూరి వరలక్ష్మీ-రాయమల్లు దంపతుల కుమారుడు మదూరి సారంగపాణి సంవత్సరిక కార్యక్రమానికి హెడ్ కానిస్టేబుల్, సీసీస్ టాస్క్‌ఫోర్స్, హౌస్ ప్రభాకర్ మారపెల్లి 25కిలోల బియ్యంను ఆర్థిక సాయంగా అందజేశారు. కార్యక్రమంలో ఎంపిటీసీ మోటపోతుల శివశంకర్ గౌడ్, అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్, బిజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంద మహేష్, ఆరెల్లి కుమార్ గౌడ్ పాల్గొన్నారు.

## నేడు రెడ్డిగుడిలో పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం

**గణపురం, డిసెంబర్ 10, ప్రభాతవార్త**



మండలకేంద్రంలోని శ్రీ నాగలినంగేశ్వర స్వామి రెడ్డిగుడి ఆలయంలో నేడు శివ పరమేశ్వర శివ కళ్యాణాన్ని నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఆలయంలో సాయంత్రం 7గంటలకు మోటపోతులు రవీందర్-సరిత దంపతుల దాతల ఆధ్వర్యంలో శివ పరమేశ్వరుల కళ్యాణాన్ని నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. అనంతరం ఆలయంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. శివ పరమేశ్వరుల కళ్యాణాన్ని భక్తులు పెద్ద ఎత్తున హజరై విజయవంతం చేయాలని కమిటీ

# ప్రజలకు అందుబాటులో ఉంటా : రేపూరి ప్రకాష్ రెడ్డి

**పరకాల, డిసెంబర్ 10, ప్రభాతవార్త**

పరకాల నియోజకవర్గంలో రాజకీయాలకతీతంగా ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజలకు అందుబాటులో ఉంటూ తన క్యాంపు కార్యాలయంలో కార్యక్రమాలు జరుగుతాయని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత పట్టణంలోని భవాని కుంకుమేశ్వరస్వామి ఆలయాన్ని సందర్శించి పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృసి చేసేందుకు సిద్దంగా ఉన్నాని, ప్రజల ఆశలకు ఆశయాలకు అనుగుణంగా సేవకుడిలా పనిచేస్తానని పేర్కొన్నారు. ఇక నుంచి నియోజకవర్గ ప్రజలు, రాజకీయ పార్టీలకు చెందిన వారు పార్టీలకతీతంగా స్వేచ్ఛగా తమ పనులు తాము చేసుకోవచ్చని తెలిపారు. గత ప్రభుత్వంలో లాగా నియోజకవర్గంలో ఎలాంటి విధమైన ప్రతికార చర్యలు ఉండవని, కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమం కోరే పార్టీ అని ప్రజల ముందుకు సంక్షేమాన్ని తీసుకెళ్లడమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. ముఖ్యంగా ప్రజలు, అధికారులు అందరు చట్టానికి లోబడి పని చేయాలన్నారు. ప్రజలంతా ఏ సమస్య వచ్చినా స్వయంగా క్యాంపు కార్యాలయానికి రావాలని ప్రజా క్షేత్రంలో, ప్రజల సమస్యలు తప్పకుండా



తీరుస్తామని వివరించారు. ఆ తర్వాత ఏసిపి కిషోర్‌కుమార్‌తో పాటు వివిధ శాఖల అధికారులు, పోలీసులు, నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులు తరలివచ్చి ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు.

# ఎమ్మెల్యే రేవూరికి అపూర్వ స్వాగతం

**- అడుగడుగున బ్రహ్మరథం**

**- హారతులిచ్చి స్వాగతించిన మహిళలు**



**పరకాల, డిసెంబర్ 10, ప్రభాతవార్త**

పరకాల ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకరించిన అనంతరం తొలిసారిగా పరకాలకు వచ్చిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డికి ఆదివారం అపూర్వ స్వాగతం లభించింది. పరకాలలో అడుగుపెట్టిన దగ్గర నుంచి క్యాంపు కార్యాలయానికి చేరే వరకు అడుగడుగునా ప్రజలు, పార్టీ శ్రేణులు రేవూరికి బ్రహ్మరథం పట్టారు. ఆయనకు ఘన స్వాగతం పలుకుతూ మహిళలు హారతులు పట్టగా ఫ్లెక్సీలు, బ్యానర్లతో పట్టణంలో అనేక ప్రాంతాల ఎమ్మెల్యేను స్వాగతించాయి. అభిమానులు బాణసంచా కాల్చుతూ సందడి చేశారు. నాయకులు, కార్యకర్తలు జగమాలలో సత్కరించారు. ఆదివారం పట్టణంలోని ఎల్ఐసి కార్యాలయం నుండి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మండల అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్, కట్కూరి దేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రేవూరి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో తమది ప్రజా ప్రభుత్వమని పేర్కొన్నారు. గత కేసిఆర్ సర్కారు అన్ని వర్గాలను పూర్తిగా నిర్లక్ష్యం చేయడంతో పాటు అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని మండిపడ్డారు. బస్టాండ్ సెంటర్ నుంచి ఎమ్మెల్యే కార్యాలయానికి చేరుకున్నారు.

**కార్యకర్తలకు అండగా ఉంటా..**

కార్యకర్తలకు ఏ కష్టమొచ్చినా అండగా ఉండి సేవలందిస్తానని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం ఏర్పాటు చేసిన విజయోత్సవ ర్యాలీలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో తన గెలుపు కోసం కృషి చేసిన కార్యకర్తలకు నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి బాధ్యతలు చేపట్టి నాటి నుంచి రాష్ట్ర ప్రజలు చాలా సంతోషంగా ఉన్నారన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతి పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించేందుకు తనవంతు కృషి చేస్తానని హామి ఇచ్చారు. ఆరోగ్యశ్రీ పథకంలో రూ.పది లక్షలకు పెంపు ద్వారా 1672 వ్యాదులకు చికిత్సను అన్ని స్పెషాలిటీ, మల్టీ స్పెషాలిటీ దవాఖానల్లో ఉచిత వైద్యం అందుబాటులో ఉంటుందన్నారు. ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని మహిళలు వినియోగించుకోవాలని ఉంటుందన్నారు. ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని మహిళలు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి తక్కళ్లపెల్లి స్వర్ణలత, ప్రజాప్రతినిదులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోరాటాల గడ్డ.. పరకాల జిల్లా చేయరా.?

నూతన ఎమ్మెల్యేకు జర్నలిస్టుల వినతి



**పరకాల, డిసెంబర్ 10, ప్రభాతవార్త**

పోరాటాల గడ్డగా పేరుగాంచిన పరకాలను జిల్లా చేయరా? అని ప్రశ్నిస్తూ పరకాల జర్నలిస్టులు నూతన ఎమ్మెల్యేకు వినతిపత్రం సమర్పించారు. ఆధివారం పరకాలలో కాంగ్రెస్ పార్టీ విజయోత్సవ ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను కలిసిన జర్నలిస్టులు రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడి ప్రాణత్యాగాలు చేసిన గడ్డ పరకాల అని తెలిపారు. నిజాం కాలం నుండి పాత తాలూకా కేంద్రంగా ఉండి ఎంతో చరిత్ర కలిగిన పరకాలను జిల్లా కేంద్రంగా ప్రకటించాలని కోరారు. నిజాం నరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాగిన పోరాటంలో పరకాల ప్రాంత ప్రజల పాత్ర చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిపోయిందని అన్నారు. సెప్టెంబర్ 2 1947న పరకాలలో జరిగిన జాతీయ వందన కార్యక్రమం ఊరేగింపులో పాలొన్న నాలుగువేల మంది దేశభక్తులపై నిజాం పోలీసులు జరిపిన కాల్పుల్లో 20మంది స్వాతంత్ర సమరయోధులు ప్రాణత్యాగం చేశారన్నారు. పరకాల, నడికూడ, శాయంపేట, ఆత్మకూరు, దామర మండలాలతో పాటు భూపాలపల్లి జిల్లాలోని రేగొండ గోరి కొత్తపల్లి, మొగుల్లపల్లి మండలాలతో కలిపి పరకాలను జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరకాలను జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు రేపాల నరసింహరాములు, బలేరావు, బాబ్జి, రావుల రాజు, చొల్లేటి సునేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి పథకానికి విశేష స్పందన



**ప్రభాతవార్త- బాలసముద్రం:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీల పథకాల్లో ఒకటైన మహాలక్ష్మి పథకానికి విశేష స్పందన కనిపిస్తుంది. తెలంగాణ వ్యాప్తంగా ఏ బస్టాండ్ చూసినా మహిళలతో కిక్కిరిసిపోయింది. ఆర్డినరీ ఎక్స్‌ప్రెస్ సర్వీస్‌లో ఉచిత ప్రయాణం కావడంతో మహిళలతో బస్సులనీ కిక్కిరిసి పోయాయి. ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం గురించి ఏ మహిళను అడిగినా సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం మాకు ఇచ్చిన వరంగా భావిస్తున్నాం. పేద తరగతుల వారం, ఎక్కడికి వెళ్లాలన్నా చార్జీలు పెట్టలేక అనేక ఇబ్బందులు పడేవాళ్లం. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకం వలన మాకు కుటుంబ మహిళలకు కష్టాలు తీరాయి. చిన్న చిన్న ఉద్యోగాలు చేస్తున్న మేము ప్రతి రోజు ఇంటి దగ్గర నుండి ఆఫీసులకు బస్సుల్లో వెళ్లి బస్సులో రావడం వల్ల మాకు వచ్చే జీతంలో సగం చార్జీలకే సరిపోయేది. ఈ పథకం వలన మాకు కొంత ఆదాయం పెరిగింది. ఈ పథకం ప్రవేశపెట్టిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు అంటూ మహిళలు తెలియజేస్తున్నారు.




## బీసీలకు అన్ని రంగాల్లో అవకాశం కల్పించాలి

– తెలంగాణ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాయిని భరత్



**ప్రభాతవార్త- బాలసముద్రం:**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటులో బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీలు కీలక పాత్ర పోషించారని బీసీలకు అన్ని రంగాల్లో అవకాశం కల్పించి వారి పురోగతికి సహకరించాలని తెలంగాణ బీసీ సంఘం రాష్ట్ర అద్యక్షుడు నాయిని భరత్ అన్నారు. ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్న నాయకులందరికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నికల్లో తెలంగాణ బీసీ సంఘం తరుపున కాంగ్రెస్ పార్టీకి పూర్తి మద్దతు ప్రకటించామన్నారు. రాహుల్‌గాంధీ చెప్పిన విధంగా తెలంగాణలో బీసీ కుల గణన చేయాలి. రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా బీసీలకు అన్ని రంగాల్లో అవకాశం ఇవ్వాలన్నారు. కొందరు ఎమ్మెల్యేల పిఏల వల్లే సిట్టింగ్ ఎమ్మెల్యేలు ఓడిపోయారన్నారు.

## నిరుద్యోగ భృతి అందించని కేసిఆర్!

**- 57 ఏళ్లకే పెన్షన్!**

**- రేవంత్ ఆదుకో!**

**పరకాల– ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే నిరుద్యోగ భృతి రూ. 3016 నందిస్తానని మోసం చేశారని, వృద్ధాప్య పింఛన్ వయసును 60 ఏళ్ల నుంచి 57 ఏళ్లకు తగ్గించి దరఖాస్తులు చేసుకోమన్నాడు. దరఖాస్తు దారులు కులం ఆదాయం ఆన్‌లైన్ పేర రుసుమును వసూలు చేసి పరకాల ప్రాంతం జనమే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగ కుటుంబాలు నిర్వహిస్తూ తరిగి గుణపాఠం చెప్పారని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. కేసిఆర్ తన తొమ్మిదిన్నర ఏళ్ల పాలనకాలంలో నిరుద్యోగులను, 507 ఏళ్ల ప్రాయులకు న్యాయం చేయలేదని జనం తగిన ఫలితం ఇచ్చారని పలువురు చర్చించుకుంటున్నారు. ఎన్నికల సమయంలో మూడో యాత్రలో తొలుత ప్రియాంక గాంధీ ప్రకటించిన నిఉద్యోగ భృతి అలాగే 57 ఏళ్లు నిండిన వారికి వృద్ధాప్య పింఛన్ అందించాల్సిన బాధ్యత ప్రస్తుత ప్రభుత్వం మీద ఉందని విశ్లేషకులు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ఆ పథకాలను అమలు చేయని కేసిఆర్ ప్రభుత్వాన్ని జనం పడగొట్టారని విషయం ప్రస్తుత ప్రబుత్వం గుర్తించాల్సి ఉంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిరుద్యోగులను 57 ఏళ్ల వారిని ఆదుకోవాలని రాజకీయ విశ్లేషకులు హితువు చెబుతున్నారు.

## మృతురాలు కుటుంబానికి ఆర్థికసాయం

**బచ్చన్నపేట, డిసెంబరు 10**

**ప్రభాతవార్త :**



మండలంలోని కొన్నె గ్రామంలో మల్గా మల్లమ్మ ఆదివారం మృతిచెందగా ఆమె కుటుంబాన్ని గ్రామ బీఆర్ఎస్ నాయకుడు కోడూరి శివకుమార్ సందర్శించి పరామర్శించారు. అనంతరం అంత్యక్రియల నిమిత్తం రూ.5వేలు ఆర్థికసాయం అందచేశారు. కార్యక్రమంలో కుర్మసంఘం నాయకులు కర్రె నర్సమ్మ, సిద్దిరాములు, ఐలయ్య, బింగి భరత్, రాకేష్, విజయేందర్, మధు, కనకయ్య, బాలరాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేటలో పైలెట్ ప్రాజెక్టు అంతా మోసం

- అక్రమాలపై కలెక్టర్ విచారణ చేపట్టాలి
- పోలీస్టేషన్‌లో కాంగ్రెస్ నాయకుల ఫిర్యాదు



**చెన్నారావుపేట, డిసెంబర్ 10, ప్రభాతవార్త**
గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ఎక్కడ లేని విధంగా నర్సంపేటలో వ్యవసాయ యాంత్రీకరణ పైలెట్ ప్రాజెక్టు అంతా మోసమని కాంగ్రెస్ నాయకులు ఘాటుగా విమర్శించారు. ఈ మేరకు స్థానిక పార్టీ కార్యాలయంలో ఆదివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్, ఎంపిపి బాదావత్ విజేందర్ మండల నాయకుడు తొగరు చెన్నారెడ్డిలు మాట్లాడుతూ నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఏడిఏ శ్రీనివాసరావుతో కుమ్మక్కయ్యాడన్నారు. జీవో నెంబర్ 342 పేరుతో వ్యవసాయ కమీషనరేట్ నుండి కలెక్టర్ కార్యాలయానికి లేఖ వచ్చినట్లు నకిలీ వెబ్‌సైట్‌ను సృష్టించాడన్నారు. వీటి ద్వారానే వ్యవసాయ యంత్రాలు సబ్సిడీపై అందుబాటులో ఉన్నాయంటూ ఆగ్రో ఏజెన్సీలతో కుమ్మక్కయి. ఇష్టరాజ్యంగా రేట్లు పెట్టారన్నారు. నర్సంపేటలో వీరు స్వలాభం కోసమే ఈ తతంగం చేశారన్నారు. దీనిపై ప్రభుత్వం నుండి అధికారికంగా ఎలాంటి ఆధారాలు లేవన్నారు. కేవలం పైలెట్ ప్రాజెక్టు పేరుతో అందినంత దండుకునేందుకే ఇలా చేశారన్నారు. ఎన్నికల్లో లబ్ధి పొంది రైతులను మోసం చేసేందుకే పైలెట్ ప్రాజెక్టు డ్రామా ఆడారన్నారు. దీనిపై జిల్లా కలెక్టర్ స్పందించాలన్నారు.

**పోలీస్టేషన్‌లో ఫిర్యాదు..**

కాగా పైలెట్ ప్రాజెక్టు పేరుతో మాజీ ఎమ్మెల్యే, ఏడీఏలు అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని కాంగ్రెస్ నాయకులు పోలీస్టేషన్‌లో ఎస్ఐ మహేందర్‌కు ఫిర్యాదు చేశారు. దీనిపై సమగ్ర విచారణ చేపట్టి బాద్యులను శిక్షించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి మొగిళి వెంకటరెడ్డి, బ్లాక్ కాంగ్రెష్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్యగౌడ్, మండల ఉపాధ్యక్షుడు నన్నెబోయిన రమేష్, సర్పంచ్‌లు సిద్దెన రమేష్, తప్పెట రమేష్, ఎస్టీ సెల్ అధ్యక్షులు భూక్య వీరన్న, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి హరీష్, కుండె కుమారస్వామి, మహబూబ్‌సింగ్, తాళ్లపెల్లి నర్సయ్యగౌడ్, కేతిడి జైపాల్‌రెడ్డి, మైదం అనిల్, భూక్య భాస్కర్, సాదు మదుసూధన్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, యాట శ్రీను, మంద శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# అర్ధాంతరంగా నిలిచిన రోడ్డు పనులు

- ఇబ్బంది పడుతున్న ప్రయాణికులు
- రోడ్డుపైనే విద్యుత్ స్థంబాలు
- పట్టించుకోని అధికారులు





**చెన్నారావుపేట, డిసెంబర్ 10, ప్రభాతవార్త**
నిత్యం రద్దీగా ఉండే ప్రధాన రహదారి అభివృద్ధి పనులు అర్ధాంతరంగా నిలిచిపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నా దుస్థితి మండలంలో నెలకొంది. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో నిర్మాణ పనులు హడావుడి చేసినా నిర్వాహకులు పత్తాలేకుండా పోయారని పలువురు డిమాండ్ చేస్తున్నారు. కాగా నర్సంపేట నుండి చెన్నారావుపేట మీదుగా నెక్కొండ వరకు ఉన్న ప్రధాన రహదారిని మరమ్మత్తు చేయాల్సి ఉంటుంది. మండల కేంద్రంలో రోడ్డును విస్తరించి డివైడర్లతో పాటు ఇరువైపులా కాల్వలు నిర్మించాల్సి ఉంటుంది. చెన్నారావుపేట నుండి నెక్కొండ వరకు ప్యాచ్ వర్క్ నిర్మాణ పనులు ఎట్టకేలకు పూర్తి చేశారు.

**- మండల కేంద్రంలో అసంపూర్తి పనులు..**

కాగా పనులు చేపట్టిన నాటి నుండి నేటి వరకు కర్ణుడి చావుకు వంద శాపాలు అన్నట్లుగా రోడ్డు పనులు అడుగడుగున అటంకాలతో ముందుకు సాగడం లేదు. 800 మీటర్ల పొడవు రోడ్డును అభివృద్ధి చేయాల్సి ఉంది. ఇందులో ఇటీవలే నిర్వాహకులు సగం వరకు బీటీ రోడ్డు వేశారు. మిగతా రోడ్డును సీసీ రోడ్డు వేయాల్సి ఉండగా దానిని వదిలేసి చేతులు దులుపుకున్నారు.

**- నర్సంపేట వైపున దుమ్మెత్తిపోస్తుంది..**

చెన్నారావుపేట నుండి నర్సంపేట మార్గంలో ముగ్దుంపురం బ్రిడ్జి వరకు దెబ్బతిన్న రోడ్డును తొలగించి కంకర పోశారు. కంర పోసి రోజులు గడుస్తున్నా నిర్మాణ పనులు ముందుకు సాగడం లేదు. కనీసం వాటర్ క్యూరింగ్ చేయాల్సిన గుత్తేదారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదంటున్నారు. దీంతో చెన్నారావుపేట నుండి నర్సంపేట వైపుగా ఉన్న రోడ్డంతా దుమ్మెత్తి పోస్తుంది.

**- ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు..**

నర్సంపేట నెక్కొండ మార్గంలో నిత్యం ఆర్టీసి బస్సులతో పాటు ప్రైవేటు వాహనాల రద్దీ ఎక్కువగా ఉంటుంది. ప్రైవేటు కళాశాలలు, పాఠశాలల బస్సులు వచ్చి వెళుతుంటాయి. రోడ్డు మరమ్మత్తు పనులు పూర్తికాక దుమ్మెత్తిపోస్తుండటంతో ఈ మార్గంలో వెళ్లే ప్రయాణికులు నిత్యం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పనులు ఎందుకు పూర్తి చేయక ఎందుకు ఆపారో తెలియని పరిస్థితి ఉందంటున్నారు.

**- విద్యుత్ స్థంబాలతో పొంచి ఉన్న ప్రమాధం..**

మండల కేంద్రంలో విద్యుత్ స్థంబాల తొలగింపు, పునరుద్దరణ పనులు అస్తవ్యస్థంగా సాగుతున్నాయని పలువురు పేర్కొంటున్నారు. రోడ్డును వేస్తున్న అధికారులు విద్యుత్ స్థంబాలను ఎందుకు తొలగించడం లేదంటున్నారు. రోడ్డుపైన ఉన్న స్థంబాలతో ప్రమాదాలతో జరిగే అవకాశం ఉందంటున్నారు. ఇప్పటికైనా విద్యుత్ స్థంబాల మరమ్మత్తు పనులు త్వరగా పూర్తి చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

**-పట్టించుకోని అధికారులు..**

రోడ్డు మరమ్మత్తు పనులు అర్ధంతరంగా నిలిచి పోయినా సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. సకాలంలో పూర్తి చేయాల్సిన పనులు ఇలా ఆలస్యం కావడం సరికాదంటున్నారు. పనులను పర్యవేక్షించి కాంట్రాక్టర్లను మందలించాల్సిన అధికారులు ఇటు వైపు కూడా రావడం లేదంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి రోడ్డు మరమ్మత్తు పనులు పూర్తయ్యేలా చూడాలని పలువురు కోరుతున్నారు.




## నర్సంపేట వార్త

## నా తల్లిదండ్రుల ఆశీర్వాదంతోనే అయ్యప్పసేవ



**నర్సంపేట, డిసెంబర్ 10, ప్రభాతవార్త**
నా తల్లిదండ్రులైన అయ్యప్ప దేవాలయ వ్యవస్థాపకులు, సేవారత్న అవార్డు గ్రహిత శింగిరికొండ రామంజనేయులుగుప్తా ఆండలమ్మల ఆశీర్వదమే అయ్యప్పకు సేవ పాత్రుడినై గ్రామ గ్రామాన పడిపూజలు నిర్వహిస్తున్నానని శ్రీధర్మశాస్త్ర అయ్యప్పదేవాలయ చైర్మన్ సింగిరికొండ మాధవశంకర్ అన్నారు. శనివారం రాత్రి 23వ మండల పూజా మహోత్సవంలో 24వ మహాఅన్నదాన క్యాక్రమంలో ఏడవ పడిపూజ మహోత్సవం ప్రధాన అర్చకులు వెంకటేశ్వరగుప్తా ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ కమిటి చైర్మన్ సింగిరికొండ మాధవశంకర్ రజినిగుప్తల 30వ వివాహ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆలయంలో కేక్‌కట్ చేసి వేడుకలు నిర్వహించుకున్నారు. ఈ పూజా కార్యక్రమంలో అన్నదాన దాతలు చింతల సాంబరెడ్డి శ్రీలత, బేతం అఖిల్ తల్లి రేణుక మహేశ్వరం నర్సంపేట బార్దాన్ అసోసియేషన్ అధ్యక్షులు శింగిరికొండ ఉపేందర్, బండారి వైకుంఠం ధనలక్ష్మి, నాగపూరి కార్తిక్‌గౌడ్, శివాని కీర్తిశేషులు రేపాల రమేష్ రజిత, పెద్దపల్లి ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న వారు మాదారపు చంద్రశేఖర్‌గుప్తా, దొడ్డ రవీందర్‌గుప్తా, శ్రీరాం శంకరయ్య, చింతల కమలాకర్‌రెడ్డి, శ్రీరాముల శంకరయ్య, భూపతి లక్ష్మినారాయణ, శింగిరికొండ ఉపేందర్, శింగిరికొండ రామరాజుగుప్తా, దొడ్డ వేణు, మల్లెల రాజు, పాలకుర్తి శ్రీనివాస్, అనంతుల రాము, ఇరుకుల వీరలింగం, వంగేటి గోవర్దన్‌గుప్తా, గురుస్వాములు ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు, దేవిశ్‌మిశ్రా, బృందం రాము, శ్రీధర్, గోపి, లక్ష్మి, రాజులతోపాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అక్కల్‌చెడలో కాంగ్రెస్ నాయకుల స్వీట్ల పంపిణి



**చెన్నారావుపేట, డిసెంబర్ 10, ప్రభాతవార్త**
మండలంలోని అక్కల్‌చెడ గ్రామంలో కాంగ్రెస్ నాయకులు స్వీట్ల పంపిణి చేపట్టారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడంతో పాటు కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని గ్రామ పార్టీ అధ్యక్షులు పులుచేరు రాజేందర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తూటి పావని రమేష్, ఉపసర్పంచ్ బానోతు వీరన్ననాయక్, కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి బొంత సురేష్, లావుడ్య వెంకన్న, బోనగిరి స్వామి, శోభన్, వీరునాయక్, పెద్దమ్మల రాజేందర్, ముత్యం భద్రయ్య, బోయిని సారయ్య, గట్ల వీరన్న, మధు, చిన్న శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# సీతక్కను కలిసిన ఉద్యోగ ఉపాధ్యాయ, పెన్షనర్లు

**శుభాకాంక్షలు తెలిపిన కలాం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎమ్డీ. సర్వర్ అహ్మద్, సెక్రటరీ పి.సలేంద్రం రిటైర్డు ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షుడు డి. సూరయ్య**



**ములుగు, డిసెంబర్ 11, ప్రభాతవార్త :**
ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నిల్లో ములుగు నియోజకవర్గం ఎమ్మెల్యే గా భారీ మెజార్టీతో గెలుపొంది, రేవంత్ రెడ్డి కాబినేట్‌లో పంచాయతీ రాజ్ శాఖ మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన డా. దనసరి అనసూయ (సీతక్క) ను ములుగు జిల్లాకు చెందిన ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లు, ఆదివారం ఉదయం హైదరాబాద్‌లోని న్యూ ఎమె ్మల్యే క్వార్టర్స్‌లో మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందజేసి, శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగుల పెండింగ్ సమస్యలు పరిష్కరి ంచాలని, ఓపిఎస్ రద్దు చేయాలని, 317 జీవో లో ఉద్యోగులకు న్యాయం చేయాలని, పెండింగ్ లో ఉన్న మూడు డీఏలు ఇవా ్వలని, మంచి ఐఆర్ ఇవ్వాలని కోరారు. కాంగ్రేస్ ప్రభుత ్వ పాలన లో ఉపా ధ్యా యులు, ఉద్యో గులం నిబద్ధతతో పనిచేసి ప్రభుత ్వ కార్యక్రమాలను పక్కాగా అమలు చేస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డు ఉద్యోగుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు, రిటైర్డు పీజీ ప్రధానోపాధ్యాయులు, దుర్గం మల్లయ్య వెల్ఫేర్ వ్యవస్థాపక అధ్యక్షులు దుర్గం సూరయ్య, ములుగు జిల్లా జాక్ కన్వీనర్, టిటియు జిల్లా అధ్యక్షులు, కలాం ఫౌండేష, వ్యవస్థాపక అధ్యక్షులు ఎమ్డీ. సర్వర్ అహ్మద్, మైనార్టీ ఎంప్లాయిస్ ములుగు జిల్లా అధ్యక్షులు ఎమ్డీ. మక్బూల్, పీఆర్టీయుటిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, కలాం ఫౌండేషన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పెండ్యాల సలేంద్రం తదితరులు పాల్గొన్నారు.

## అన్ని మతాల సారం ఒక్కటే

**సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్**



**ములుగు, డిసెంబర్ 11, ప్రభాతవార్త :**
అన్ని మతాల సారం ఒక్కటేనని సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలోని మణికంఠ కుటీరంలోని అయ్యప్ప సా ్వములకు సబ్ రిజిస్ట్రార్ ఆధ్వర్యంలో అన్నదానం (బిక్ష) చేసి మత సామరస్యాన్ని చాటుకున్నారు. అయ్యప్ప దీక్షాదారులకు బిక్ష చేపట్టిన తస్లీమా వారి మధ్యలో కూర్చొని సహపంక్తి భోజనం చేశారు. అనంతరం తానే అయ్యప్పలు తిన్న విస్తారాకులు తీశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతదేశం విభిన్న సాంస్కృతిక, సాంప్రదాయాలకు ప్రతీక అని, మతాలు వేరైనా భావాలు, ఒక్కటేనని తస్లీమా అన్నారు. మతం కన్నా మానవత ్వం గొప్పదని, మనమంతా మనుషులమని, ఐకమత్యంగా ఉంటూ స్నేహపూర్వకంగా మెలగాలని తస్లీమా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కుటీర గురు స్వామి రమేష్, స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సిఎం కేసీఆర్ త్వరగా కోలుకోవాలి

**తీన్మార్ మల్లన్న టీం రాష్ట్ర కమిటీ సభ్యుడు అచ్చునూరి కిషన్**



**ములుగు, డిసెంబర్ 11, ప్రభాతవార్త :**
ఇటీవల ఎర్రవల్లి ఫాం హౌస్‌లో కాలు జారి క్రింద పడి యశోద హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న మాజీ సీఎం కేసిఆర్ త్వరగా కోలుకోవాలని తీన్మార్ మల్లన్న టీం రాష్ట్ర కమిటీ సభ్యుడు, ములుగ జిల్లా ఇంచార్జీ అచ్చునూరి కిషన్ తెలిపారు. కాంగ్రేస్ పార్టీ, ప్రజా ప్రభుత్వానికి సహకరిస్తూ ప్రజా సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడాలని, తెలంగాణ నాలుగున్నర కోట్ల ప్రజల సమస్యలపై వారి అభివృద్ధే లక్ష్యంగా, ప్రజల పక్షాన ప్రభుత్వానికి సలహాలు సూచనలు ఇవ్వాలని ఆయన కోరారు. తెలంగాణ బాపూ త్వరగా కోలుకోవాలని ఆ భగవంతుడిని ఆయన కోరారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వన భోజనాలు

**అయ్యప్ప స్వాములకు భిక్ష**



**ఏటూర్‌నాగారం, డిసెంబర్ 10, ప్రభాతవార్త:**
ఏటూర్‌నాగారం మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పవిత్ర కార్తీకమాసం సందర్భంగా కమలాపూర్‌లోని గోదావరి నదీతీరంలో ఆదివారం వన భోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్యవైశ్యులు కుటుంబ సమేతంగా పవిత్ర గోదావరి నదిలో స్నానాలు ఆచరించి గంగానదికి, గౌరి దేవతకు పూజలు ఆచరించి గోదావరి నదిలో కార్తీక దీపాలు వదిలారు. అనంతరం నదీ తీరంలో అయ్యప్ప స్వాములకు, శివ స్వాములకు, భవానీ స్వాములకు భిక్ష ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘంనాయకులు మాట్లాడుతూ ప్రతి ఏడాది కార్తీక మాసంలో వన భోజనాలు ఏర్పాటు చేయడం ఆనవాయితీగా వస్తుందని, ఇందులో భాగంగానే ఈ రోజు వన భోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది. స్వాములందరూ సకాలంలో విచ్చేసి భిక్ష స్వీకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు సంతోషంగా ఉందన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు బచ్చు సతీష్, ప్రధాన కార్యదర్శి గంజి రమేష్, కోశాధి కారి గుంత రమేష్, ఆర్యవైశ్య సంఘం ములుగు ఉపాధ్యక్షులు బొల్సాని గౌరి శంకర్, జిల్లా నాయకులు బచ్చు సత్యనారాయణ, గంజి స్వామి, వెలగందుల మాధవ్, పాపన్న గురు స్వామి, పర్వతాల లాలయ్య గురు స్వామి,గంజి దురేశ్వరరావు, సాంబశివరావు, గందె శివ శంకర్, బచ్చు చంద్రశేఖర్, ఉమా మహేశ్వర్ మండలంలోని అయ్యప్ప స్వాములు, శివ స్వాములు, భవానీ స్వాములు పాల్గొన్నారు.



# ములుగు వార్త

## మంత్రి సీతక్కను కలిసిన కాంగ్రేస్ నాయకులు

**శుభాకాంక్షలు తెలిపిన గొల్లపల్లి, బైరెడ్డి**



**ములుగు, డిసెంబర్ 11, ప్రభాతవార్త :**
హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే నివాస సముదాయంలో తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి గా బాధ్యతలు స్వీకరించిన ములుగు ఎమ్మెల్యే డా. దనసరి అనసూయ సీతక్కను కిసాన్ కాం గ్రేస్ ములుగు జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, ములుగు బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు బైరెడ్డి భగవాన్ రెడ్డి ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు బైరెడ్డి భగవాన్ రెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు పున్నం శ్యాం సుందర్ రెడ్డి, వెంకటాపూర్ మండల వర్కింగ్ ప్రసిడెంట్ బండి శ్రీనివాస్, కిసాన్ కాంగ్రేస్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ గుడ్ల దేవేందర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## సామాజిక కార్యకర్తకు గ్రామర్ పుస్తకం అందజేత



**ములుగు, డిసెంబర్ 11, ప్రభాతవార్త :**
హైదరాబాద్ లోని దిడ్డి విష్ణు మూర్తి అలియాస్ ఎంకన్న అనే సామాజిక కార్యకర్తకు రిటైర్డు ప్రధానోపాధ్యాయులు, దుర్గం మల్లయ్య వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు దుర్గం సూరయ్య తాను రచించిన ఇంగ్లీషు గ్రామర్ పుస్తకాన్ని ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా విష్ణుమూర్తి మాట్లాడుతూ గతంలో దళిత బహుజనుల అభివృద్ధి కోసం ములుగు ఏరియాలో 25 ఏళ్ల క్రితం కృషిచేసిన సేవలను గుర్తుంచుకొని తనను కలిసిన ఉపాధ్యాయ బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిటియు జిల్లా అధ్యక్షులు, కలాం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎమ్డీ. సర్వర్ అహ్మద్, మైనార్టీ ఎంప్లాయిస్ జిల్లా అధ్యక్షులు ఎమ్డీ. మక్బూల్, పీఆర్టీయు రాష్ట్ర ఉపాధ్యక్షులు పెండ్యాల సలేంద్రం లు పాల్గొన్నారు.

# నన్ను ఆశీర్వదించి గెలిపించిన ప్రజలకు రుణపడి ఉంటా

**- విజయోత్సవ ర్యాలీలో ఎమ్మెల్యే నాయిని**

*ప్రభాతవార్త- సుబేదారి:*

నన్ను ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపించిన వరంగల్ పశ్చిమ ప్రజలకు రుణపడి ఉంటాయనని విజయోత్సవ ర్యాలీలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. వరంగల్ పశ్చిమ శాసన సభ్యునిగా నాయిని రాజేందర్‌రెడ్డి శాసన సభలో శాసన సభ్యునిగా ప్రమాణ స్వీకారం చేసి మొట్టమొదటి సారిగా హన్మకొండకు వచ్చిన సందర్భంగా డిజిల్ కాలనీలో ప్రజలు నాయిని రాజేందర్‌రెడ్డికి గన స్వాగతం పలికారు. విజయోత్సవ ర్యాలీ కార్యకర్తల జనసందోహంతో డిజిల్ కాలనీ నుండి భారీ ర్యాలీతో బయలు దేరి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వరకు చేరింది. మధ్యలో ఫాతిమానగర్‌లోని మదర్ థెరిస్సా విగ్రహానికి కలెక్టర్ బంగ్లా వద్ద ఉన్న అమరవీరుల స్థూపం, ఆదాలత్ జంక్షన్ వద్ద ఉన్న అమరవీరులకు, కాళోజీ జంక్షన్ వద్ద ఉన్న



కాళోజీ నారాయణరావు కాంస్య విగ్రహానికి, అంబేద్కర్ సర్కిల్ వద్ద ఉన్న అంబేద్కర్ కంస్య విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ప్రజలు నన్ను ఆశీర్వదించి మీ అమూల్యమైన ఓటు వేసి నియోజకవర్గ ఎమ్మెల్యేగా నన్ను గెలిపించి నందుకు మీకు రుణపడి ఉంటాయ న్నారు. నియోజకవర్గ ప్రజలకు ఎప్పుడు ఎల్లవేళలా అండగా ఉంటాననన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను శ్రేణులను కంటికి రెప్పలా కాపాడు కుంటా నన్నారు. ఇందులో భాగంగానే సీఎం రేవంత్‌రెడ్డి ప్రమాణ స్వీకారం పూర్తి కాగానే ఆరు గ్యారంటీలలో రెండింటిని అమలులోకి తెచ్చారని గుర్తు చేశారు. ఇందులో మొదటిది మహిళలు రాష్ట్రంలో ఎక్కడైనా ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఉచితంగా ప్రయా ణించేందుకు తెచ్చిన పథకం అని వివరించారు. అదేవిధంగా ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యంగా ఉందేందుకు ఆరోగ్యశ్రీ పథకాన్ని పునరుద్దరించి పది లక్షల వరకు ఉచితంగా వైద్యం చేసుకునేలా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అన్ని వర్గాల ప్రజలు ఈ రెండు అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మిగతా నాలుగు గ్యారంటీలను కూడా త్వరలోనే ప్రభుత్వం అమల్లోకి తీసుకు వస్తుందన్నారు. ప్రజలు స్వేచ్ఛగా జీవించేలా కాంగ్రెస్ ప్రభుత్వం చ్యలు తీసుకుంటుందన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం 100 రోజుల్లో ఇచ్చిన హామిలన్ని అమలు

**-రెండు రోజుల్లో రెండు గ్యారెంటీలు అమలు చేసిన ఘనత కాంగ్రెస్‌దే**

**-మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్**

*మహబూబాబాద్,డిసెంబర్10,(ప్రభాతవార్త*

రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామిలన్ని 100రోజుల్లోనే పూర్తి చేస్తామని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ అన్నారు. ఎమ్మెల్యేగా ఎన్నికై ప్రమాణాస్వీకారం తర్వాత మొదటి సారిగా ఆదివారం మహబూబాబాద్‌కు చేరు కున్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికి బ్రహ్మరథం పట్టారు. ముం దుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి జిల్లా డిసిసి అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్ చందర్‌రెడ్డితో కలిసి పూలమాల వేశారు. అనంతరం జ్యోతిరావుపూలే విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. తదుపరి ఆర్టీసీ డిపోలో ఏర్పాటు చేసిన మహాలక్ష్మి పథకాన్ని ప్రారంభించి ఆర్టీసీ బస్సులో ప్రయాణించే జిల్లా జనరల్ ఆసుపత్రికి బస్సులో వెళ్లి రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో ఇప్పటికే రెండు గ్యారెంటీలను అమలు చేశామని ఈ ఘనత కాంగ్రెస్‌పార్టీకే



దక్కు తుందన్నారు. తెలంగాణ ఇచ్చిన సోనియ మ్మతల్లికి ఆమె పుట్టినరోజు సందర్భంగా తెలంగాణ రాష్ట్రాన్ని ఆమెకు బహుమతిగా ఇచ్చా మన్నారు. 1200మంది ఆత్మబలిదానాలు తీసు కుంటే వారి తల్లిదండ్రుల బాధను చూడలేక ఇంకా ఎవరు బలిదానం కావొద్దని తెలంగాణ రాష్ట్రం



ఇస్తే పార్టీకి నష్టం జరుగుతుందని తెలిసి కూడా ఇచ్చిన మాటకు కట్టుబడి రాష్ట్రాన్ని ప్రసాదించిన తల్లి సోనియమ్మ అని కొనియాడారు. నేటి నుండి రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద రూ.10లక్షల వరకు కార్పోరేట్ వైద్యం చేయించుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ భూక్య ఉమ, జిల్లా అధికారులు సన్యాసయ్య, జిల్లా వైద్యాధికారి అంబరీష, వెంకట్, వెంకట్రా ములు, వద్దెబోయిన శ్రీనివాస్, కౌన్సిలర్‌లు పోతురాజు, విజయ, నాయకులు నిమ్మల శ్రీనివాస్, బాలునాయక్, రామునాయక్, పద్మం ప్రవీణ్, మాలోతు నరేష్, మహిళా నాయకురాళ్లు లకావత్ పద్మ, లక్ష్మి, దేవి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అవార్డుకు పొన్నం బిక్షపతి గౌడ్ ఎన్నిక

*టేకుమట్ల, డిసెంబర్ 10, (ప్రభాతవార్త*

బహుజన సాహిత్య అకాడమీ నేషనల్ అవార్డుకు పొన్నం బిక్షపతి గౌడ్ ఎన్నికైనట్లు బహుజన సాహిత్య అకాడమీ జాతీయ చైర్మన్ బహుజన సాహిత్య అకాడమీ జాతీయ చైర్మన్ నల్ల రాధాకృష్ణ, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎంఎం గౌతమ్ ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా బహుజన సాహిత్య అకాడమీ జాతీయ కార్యాలయం హైదరాబాదులో జాతీయ అవార్డుకు ఎన్నికైన పత్రాన్ని పొన్నం బిక్షపతి గౌడ్‌కు ఆ సంస్థ ప్రతినిధులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ యొక్క అవార్డ్ 2024 ఫిబ్రవరి 11 తేదీన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఇండియన్ నేషనల్ కాన్ఫరెన్స్ హాల్ తిరుపతిలో జరిగే అవార్డ్స్ ఫంక్షన్‌లో 600 మంది ప్రతినిధుల సమక్షంలో బహుజన సాహిత్య అకాడమీ జాతీయ కేసులు నల్ల రాధాకృష్ణ, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎంఎం గౌతమ్, తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ లలిత చేతుల మీదుగా అవార్డ్ గ్రహీత పొన్నం బిక్షపతి గౌడ్‌కు అందజేయడం జరుగుతుందని బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ తెలిపారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని కుందనపల్లి మారుమూల గ్రామంలో జన్మించిన పొన్నం బిక్షపతి గౌడ్ సర్ధార్ సర్వాయి పాపన్న మోకు దెబ్బ



వ్యవస్థాపక అధ్యక్షులు జక్కే వీరస్వామి గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అనేక కార్యక్రమంలో చురుకుగా పాల్గొంటూ, గౌడ సామాజిక వర్గాలు జరిగే అన్యాయాలపై అలు పెరుగని పోరాటం చేశారని, వీరస్వామి గౌడ్ ఏ పిలుపునిచ్చిన అంకితభావంతో, ఆశీస్సులతో గౌడ కులస్తుల కోసం పని చేసినందుకుగాను బహుజన సాహిత్య అకాడమీ జయశంకర్ భూపాలపల్లి వారు ఎంపిక చేయడం జరిగింది. అవార్డుకు ఎంపిక చేసిన జిల్లా రాష్ట్ర నాయకులకు, ప్రత్యేక కృతజ్ఞతలు అని అవార్డ్ గ్రహీత పొన్నం బిక్షపతి గౌడ్ తెలిపారు.

## మంత్రి వర్గంలో లంబాడీలకు స్థానం కల్పించాలి

*తొర్రూరు,డిసెంబర్ 10,(ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం మంత్రివర్గంలో లంబాడీలకు స్థానం కల్పించాలని సేవాలాల్ సేన్ తొర్రూరు మంబల ఇంచార్జి జాటోత్ సురేష్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 36 లక్షల గిరిజనులు ఉంటే అందులో 30 లక్షల పైబడి లంబాడీలు ఉన్నా రన్నారు. లంబాడీలకు మంత్రి వర్గంలో స్థానం కల్పించాలని, ఎన్నికల్లో రాష్ట్రంలో ఉన్న లంబాడీలందరూ కూడా ఏకపక్షంగా ఓట్లు వేయడంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిందని తెలిపారు. మంత్రివర్గ విస్తరణ చేసి సముచిత స్థానం కల్పించి మంత్రివర్గ స్థానం మంత్రి పదవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సేవాలాల్ సేన జాటోత్ శ్రీనివాస్ నాయక్,వెంకన్న నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే నాయిని

*ప్రభాతవార్త- బాలసముద్రం:*



వరంగల్ పశ్చిమ శాసన సభ్యులుగా నాయిని రాజేందర్‌రెడ్డి శాసనసభలో ప్రమాణ స్వీకారం చేసి మొట్టమొదటి సారిగా హన్మ కొండకు వచ్చిన సంద ర్భంగా నాయిని రాజేం దర్‌రెడ్డి తన కుటుంబ సభ్యు లతో కలిసి భద్రకాళి అమ్మవారిని దర్శించు కున్నారు.

## కోటగుళ్లలో ఘనంగా కార్తీక వనభోజనాలు, సామూహిక వ్రతాలు

*గణపురం, డిసెంబర్ 10, (ప్రభాతవార్త*



మండలకేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవానీ సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో కార్తీకమాస ఉత్సవాలలో భాగంగా ఆదివారం ఆలయ ప్రాంగణంలోని ఉసిరి, మారేడు వృక్షాల వద్ద సామూహిక సత్యనారాయణ వ్రతాలు కార్తీక వనభోజనాలను కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏడు నిర్వహించే పూజా కార్యక్రమాలలో భాగంగా సామూహిక సత్యనారాయణ వ్రతాలు, వన భోజనాలను నిర్వహించారు. ఈసందర్భంగా వేద పండితులు గోవర్ధన వేణు గోపాలచార్యులను ఆలయ అర్చకులు ముసు నూరి నరేష్‌లను ఘనంగా సన్మానించి పట్టు వస్త్రాలను అందజేశారు.

## నేడు గ్రీవెన్స్‌డే నిర్వహణ

*మహబూబాబాద్,డిసెంబర్10,(ప్రభాతవార్త*

ఈ నెల 11న సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో గ్రీవెన్స్‌డే నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ శశాంక ఆదివారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. ప్రజలు తమ సమస్యలు, విజ్ఞప్తులు పరిష్కరించేందుకు ధరఖాస్తులు అందించవచ్చన్నారు.

## ఆర్టీసి కార్మికులను కాపాడుకుంటాం

*ప్రభాతవార్త- బాలసముద్రం:*

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ఆర్టీసి కార్మికుల పాత్ర కీలకమని వారిని కాపాడుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని టీఎంయు ఫౌండర్ అశ్వద్దామరెడ్డి అన్నారు. ఆదివారం వీవీస్ రోడ్‌లోని యూనియన్ ఆఫీస్‌లో టీఎంయూ రాష్ట్ర కార్యవర్గ సమావేశం కార్మికుల సమస్యలపై, యూనియన్ విస్తరణ, బలోపేతంపై ఆర్టీసి విలీనం, యూనియన్ల ఎంట్రీపై చర్చ జరిగింది. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో ఆర్టీసిని ఆగం చేసిందని రాష్ట్ర కమిటీ అభిప్రాయపడింది. ఎన్నికలు నిర్వహించాలి... యూనియన్లు తీసుకురావాలని రాష్ట్ర కమిటి నిర్ణయించింది నూతన ప్రభుత్వం ఏర్పడడం సంతోషం వ్యక్తం ఏసింది. మీటింగ్ తరువాత రవాణా శాఖ మంత్రిని అశ్వద్దామరెడ్డి ఆధ్వర్యంలో కలిసారు. కాంగ్రెస్ గెలుపులో ఆర్టీసి కార్మికుల పాత్ర ఎంతో ఉందని మంత్రి పేర్కొన్నారు. ఆర్టీసిని ఉద్యోగులందరిని కాపాడుకుంటామని మంత్రి అన్నారు. ఉద్యమనాయకుడు పొన్నం ప్రభాకర్ ట్రాన్స్‌పోర్టు మంత్రి కావడం సంతోషంగా రాష్ట్ర కమిటీ సంతోషం వ్యక్తం చేసింది. తెలంగాణ ఉద్యమంలో పొన్నం ఎంతో పనిచేశారని పేర్కొన్నారు. పొన్నమ్‌ను ట్రాన్స్‌పోర్టు మంత్రిగా అవకాశం ఇచ్చినందుకు సీఎంకు ధన్యవాదాలు తెలిపారు.



# హన్మకొండలో పేట్రేగిపోతున్న భూకబ్జాదారులు

**మొదటి పేజీ తరువాయి :**

ఒరుగుల్ల నగరంలో ప్రభుత్వ అసైన్డ్ విలువైన స్థలాలను అధికారుల అండతో భూకబ్జాదారులు ఆక్రమణ చేసి నిర్మాణాలు చేపట్టడం శరామా మూలైంది. ఎన్నికల వేళ అధికారులు బిజీగా ఉండటం అదునుగా చూసినా కబ్జాదారులు హన్మకొండ న్యూశాయంపేట రెవిన్యూ పరిధిలోని హంటర్‌రోడ్డు పక్కనే గల జూపార్కు ముందు ప్రభుత్వ అసైన్డ్ గుట్ట భూములను తవ్వి రాత్రికి రాత్రే షెడ్లు నిర్మిస్తున్నప్పటికి రెవిన్యూ అధికారులు కల్లులేని కబోదుల్లాగా చూసి చూడ నట్లు వ్యవహరించంపై హన్మకొండ నగరంలో సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వివరా ల్లోకి వెళితే న్యూశాయంపేట రెవిన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 940లో హంటర్ రోడ్డుకు ఆనుకొని ఉన్న గుట్టను తొలిచి గత 9 సంవత్సరాల క్రితం స్థానిక ఎమ్మెల్యేల అండదండలతో కోట్ల రూపాయల భూమిని కబ్జా చేసి ఆక్రమింపకొని షెడ్లు నిర్మించుకున్నారు. జ్ఞాన మందిరం పేరుతో స్వచ్ఛంద సంస్థ వారు గతంలో భూ ఆక్రమణ చేసి కమర్షియల్ షెటర్స్‌గా మార్చి లక్షల రూపాయల్లో రెంట్లకు ఇచ్చి కిరాయిలు సైతం పొందుతున్నారు. కాగా దాని పక్కనే గల ఖాళీ స్థలంపైన కన్నేసిన కబ్జాదారులు గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో స్థానిక బిఆర్ఎస్ నేతల అండదండలతో గ్యాంగ్‌స్టార్‌గా ఏర్పడి ఒక 400ల చదరపు గజాల ప్రభుత్వ గుట్ట భూమిని సర్వే నెంబర్లు మార్చి రెవిన్యూ సబ్ రిజిస్ట్రర్ అధికారుల ప్రోత్సాహంతో బినామీ పేర్ల మీద రిజిస్ట్రేషన్ చేయించి అమ్మగా అట్టి కబ్జా వ్యవహారాన్ని వార్త పత్రిక వెలుగులోకి తీసుకురాగా గత ఆరు నెలల క్రితం హన్మకొండ రెవిన్యూ అధికారులు అక్రమ నిర్మా ణాన్ని కూల్చివేయడం జరిగింది. కాగా ఇటీవల అధి కారులు ఎన్నికల బిజీలో ఉండగా అట్టి 400 గజాల భూమిలో మళ్లీ నిర్మాణం చేపట్టడమే కాకుండా ఆ నిర్మాణం పక్కన గల సుమారు మరో 400 గజాలలో ఉన్న రాళ్లను గుట్టను తొలగించి రాత్రికి రాత్రే అక్రమంగా నిర్మా ణాలు చేపట్టి షెడ్లు నిర్మించారు. రోడ్డుపక్కనే భూకబ్జాదారులు పేట్రేగి పోతున్న ప్పటికి అటు రెవిన్యూ అధికారులు కాని ఇటు కూడా కార్పొరేషన్, రెవిన్యూ అధికారులు కన్నెత్తి చూడక పోవడం శోచనీయం. కాగా హన్మకొండ న్యూ శాయం పేట ప్రజలు జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి చాలని అక్రమంగా నిర్మిస్తున్న షెడ్లను తొలగించి కోట్ల రూపాయల విలువైన భూములను కాపాడాలని హన్మకొండ ప్రజలు కోరుతున్నారు.









# రాష్ట్రంలో అడవులు, పర్యావరణ రక్షణకు కలిసి కట్టుగా పని చేస్తాం

### పురాతన ఆలయాలను అభివృద్ధి చేస్తాం

### మంత్రి కొండా సురేఖ

ప్రభాత వార్త ప్రతినిధి, వరంగల్



తెలంగాణ రాష్ట్రంలో అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రిగా సోమవారం ఉదయం కొండా సురేఖ బాధ్యతలు చేపట్టనున్నారు. సచివాలయంలో నాలుగో అంతస్తులో ఉన్న కార్యాలయంలో (రూమ్ నెంబర్ 410) పూజలు చేసి బాధ్యతలు స్వీకరిస్తారు. ఈ సందర్భంగా అటవీ సంరక్షణ ప్రధాన అధికారి (పిసిసిఎఫ్, హెచ్ఓ ఎఫ్ఎఫ్) ఆర్ఎం.డోబ్రియాల్‌తో పాటు ఇతర ఉన్నతాధికారులు మంత్రిని ఆమె నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో పర్యావరణం, అడవుల రక్షణకు, పచ్చదనం మరింతగా పెంచేందుకు కలిసి కట్టుగా పని చేస్తామని కొండా సురేఖ వెల్లడించారు. అంతకు ముందు దేవా దాయ శాఖ కమిషనర్ అనిల్ కుమార్ ఇతర అధి కారులు, పండితులు మంత్రి దంపతులను కలిసి ఆశీర్వదించి శుభా కాంక్షలు తెలిపారు.





## నేడు కలెక్టరేట్‌లో ప్రజావాణి

### కలెక్టర్ పి.ప్రావీణ్య

ప్రభాత వార్త ప్రతినిధి, వరంగల్

వరంగల్ జిల్లాలో ఈనెల 11న సోమవారం ఉదయం 11 గంటలకు జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ పి.ప్రావీణ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా వాసులు ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

## నేడు జిడబ్ల్యూఎంసిలో ప్రజావాణి


### కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా

పోచమ్మ మైదాన్, డిసెంబర్ 10, ప్రభాత వార్త

గ్రేటర్ వరంగల్ మహానగరంలో ఈనెల 11న సోమవారం ఉదయం 11 గంటలకు జిడబ్ల్యుఎంసి కౌన్సిల్ హాల్‌లో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా ఒక ప్రకటనలో తెలిపారు. నగర వాసులు తమ సమస్యల పరిష్కారానికి ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## మిర్చి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

గూడూరు, డిసెంబర్ 10, ప్రభాతవార్త



మండలంలో చీడపీడల బారిన పడి మిర్చి పంటను నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని అఖిలభారత రైతుకూలీసంఘం ప్రతినిధులు డిమాండ్ చేసారు. ఈమేరకు ఆదివారం మండలంలోని పలు గ్రామాల్లో సంఘ ప్రతినిధులు మిర్చి తోటలను సందర్శించి రైతులతో మాట్లాడారు. వేరు కుళ్ళ, గుబ్బవైరస్ తెగుళ్లతో మిర్చి రైతులు తీవ్రంగా నష్టపోయినట్లు గుర్తించారు. అప్పులు తెచ్చి పెట్టుబడులు పెట్టి సాగు చేసిన పంట చేతికొచ్చే సమయానికి చీడపీడల బారిన పడి ధ్వంసమవుతున్నదని వారు వాపో యారు. వెంటనే మిర్చి పంటల నష్టంపై ప్రభుత్వం సర్వే చేయించి ఎకరాకు రూ. లక్ష చొప్పున నష్ట పరిహారం అందజేయాలని రైతు కూలి సంఘం ప్రతినిధులు డిమాండ్ చేసారు.

# వరంగల్ వార్త

## మహాలక్ష్మి పథకానికి విశేష స్పందన

ప్రభాతవార్త- బాలసముద్రం:



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీల పథకాల్లో ఒకటైన మహాలక్ష్మి పథకానికి విశేష స్పందన కనిపిస్తుంది. తెలంగాణ వ్యాప్తంగా ఏ బస్టాండ్ చూసినా మహిళలతో కిక్కిరిసిపోయింది. ఆర్డినరీ ఎక్స్‌ప్రెస్ సర్వీస్‌లో ఉచిత ప్రయాణం కావడంతో మహిళలతో బస్సులనీ కిక్కిరిసి పోయాయి. ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం గురించి ఏ మహిళను అడిగినా సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం మాకు ఇచ్చిన వరంగా భావిస్తున్నాం. పేద తరగతుల వారం, ఎక్కడికి వెళ్లాలన్నా చార్జీలు పెట్టలేక అనేక ఇబ్బందులు పడేవాళ్లం. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకం వలన మాకు కుటుంబ మహిళలకు కష్టాలు తీరాయి. చిన్న చిన్న ఉద్యోగాలు చేస్తున్న మేము ప్రతి రోజు ఇంటి దగ్గర నుండి ఆఫీసులకు బస్సుల్లో వెళ్లి బస్సులో రావడం వల్ల మాకు వచ్చే జీతంలో సగం చార్జీలకే సరిపోయేది. ఈ పథకం వలన మాకు కొంత ఆదాయం పెరిగింది. ఈ పథకం ప్రవేశపెట్టిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు అంటూ మహిళలు తెలియజేస్తున్నారు.

## ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన పద్మం ప్రవీణ్

మహబూబాబాద్,డిసెంబర్10,ప్రభాతవార్త



మహబూబాబాద్ ఎమ్మెల్యేగా డాక్టర్ భూక్య మురళీనాయక్ ఎన్నికై ప్రమాణ స్వీకారం అనంతరం మొదటిసారిగా ఆదివారం మహబూబాబాద్‌కు వచ్చిన నేపథ్యంలో జిల్లా డిసిసి అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పద్మం ప్రవీణ్‌లు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మానుకోటను అభివృద్ధి కోటగా మార్చాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి ఉమ, మిట్టకంటి నరేష్, దూపాటి వినయ్, నారాయణసింగ్, పృధ్వి తదితరులు ఉన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

మహాముత్తారం, డిసెంబర్ 10, ప్రభాతవార్త

మహాముత్తారం మండలంలోని కొత్త రేగులగూడెం, పాత రేగులగూడెం గ్రామాలలో ఆదివారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జడ్పీ ఫ్లోర్ లీడర్, జడ్పీటీసీ లింగమల్ల శారద-దుర్గయ్య ప్రారంభించారు. ఈకార్యక్ర మంలో సర్పంచ్ బూసి దేవేందర్ రెడ్డి, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# జనగామ జిల్లా సాహిత్య చరిత్ర గ్రంథం భావితరాలకు దిక్సూచి

**-సోమనాథుడి జన్మస్థలంలో ఆవిష్కరించడం చారిత్రక విశేషం**

**- ప్రముఖ కవి, రచయిత నందిని సిధారెడ్డి**

**పాలకుర్తి, డిసెంబరు 10 ప్రభాతవార్త :** పాలకుర్తి మండలకేంద్రంలో ప్రముఖ కవి, రచయిత చరిత్ర పరిశోధకులు డాక్టర్ లింగంపల్లి రామచంద్ర రాసిన జనగామ జిల్లా సాహిత్య చరిత్ర గ్రంథం భావితరాలకు దిక్సూచి అని ప్రముఖ కవి, రచయిత తెలంగాణ సాహిత్య అకాడమి తొలిచైర్మన్ నందిని సిధారెడ్డి అన్నారు. సోమనాథుడి జన్మస్థలం పాలకుర్తిలోని దేవస్థానం ప్రాంగణంలోని పాల్కురికి సోమనాథ స్మృతివనంలో కవి, రచయిత, చరిత్ర పరిశోధకులు డాక్టర్ లింగంపల్లి రామచంద్రం రాసిన జనగామ జిల్లా సాహిత్య చరిత్ర గ్రంథావిష్కరణ కార్యక్రమం సోమనాథ కళాపీఠం అధ్యక్షులు రాపోలు సత్యనారాయణ అధ్యక్షతన ఏర్పాటు చేయగా నందిని సిధారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై గ్రంథావిష్కరణ చేసి మాట్లాడారు. తెలంగాణ సాహిత్య వికాసానికి ఏర్పడిన తెలంగాణ సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో జనగామ జిల్లా సాహిత్య చరిత్రను గ్రంథ రూపంలో ప్రచురించే మహత్తర కార్యాన్ని రామచంద్ర దిగ్విజయంగా పూర్తిచేశారని అన్నారు. పాల్కురికి సోమనాథుడి జన్మస్థలం అయిన పాలకుర్తి సోమనాథ స్మృతివనంలోజనగామ జిల్లా సాహిత్య చరిత్ర గ్రంథాన్ని ఆవిష్కరణ చేసుకోవడం చారిత్రక విశేషం అని తెలిపారు. తొలి తెలుగు స్వతంత్ర కవి, తెలుగు సాహిత్యానికి ఆదికవి పాల్కురికి సోమనాథుడని అన్నారు. తెలుగు సాహిత్యాన్ని మర్చిపోకుండా చిరస్మరణీయం చేసిన ఘనత పాల్కురికి సోమనాథుడిదని అన్నారు. పాలకుర్తి సోమనాథుడని, వీర, విప్లవ, ఉద్యమకవిగా తెలుగు సాహిత్యాన్ని మర్చిపోకుండా చిరస్మరణీయం చేసిన ఘనత పాల్కురికి సోమనాథుడిదేనని అన్నారు. పాలకుర్తి ప్రస్తావన లేకుండా తెలంగాణ ఉద్యమంలో ఉపన్యాసమే లేదని తెలిపారు. గ్రంథ రచయిత డాక్టర్ లింగంపల్లి రామచంద్ర మాట్లాడుతూ 1970వ దశాబ్ద కాలంలో జనధర్మ వారపత్రిక సంపాదకులు ఎంఎస్.ఆచార్య ప్రోద్బలంతో జనగామ జిల్లా సాహితీ వేత్తల పరిచయాలు రాసే అవకాశం కలిగిందని దానికి కొనసాగింపుగానే ఈ గ్రంథం అని అన్నారు.



జనగామ జిల్లా సాహిత్య చరిత్ర రచనలతో ఒకపరిపూర్ణత సిద్ధించిందని సంతోషం వ్యక్తంచేశారు. ఈకార్యక్రమంలో గ్రంథం అంకితం తీసుకున్న ఆర్వి.శ్రీనివాసరావు దంపతులు పానుగంటి రామమూర్తి, ప్రొఫెసర్ ప్రభంజన్‌కుమార్ యాదవ్, పాండురంగారావు, బండిరాజుల శంకర్, పిట్లోజుసోమేశ్వర చారి, అలిశెట్టిప్రభాకర్, సోమనాథ కళాపీఠం సభ్యులు వీరమనేని వెంకటేశ్వరరావు, ఇమ్మడి దామోదర్, రాపాక విజయ్, మామిండ్ల రమేష్‌రాజా, బజ్జూరి వేణుగోపాల్, గూడూరు లెనిన్, సుదర్శన్ సోమయ్య, జనగామ జిల్లా వివిధ మండలాల కవులు, సాహితీవేత్తలు సాంబరాజు యాదగిరి, ఐల సోమనర్సయ్యాచారి, రెడ్డిరత్నాకర్‌రెడ్డి, నక్కసురేష్; అనంతోజు బ్రహ్మాచారి, వేముల సదానందం, ఎక్కలదేవి మోహనకృష్ణ, అంకాల సోమయ్య, చింతప్రసాద్, చింత సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన ఎన్ఎంఎంఎస్ పరీక్ష

**- డీఈవో కె.రాము**



**జనగామ టౌన్, డిసెంబరు 10 ప్రభాతవార్త :** జనగామ జిల్లాలో ఎన్ఎంఎంఎస్ పరీక్ష ప్రశాంతంగా ముగిసినట్లు డీఈవో కె.రాము తెలిపారు. ఈసందర్భంగా డీఈవో రాము మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన ప్రతిభావంతులైన విద్యార్థులను కొనసాగించేలా కేంద్ర ప్రభుత్వం యేటా నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్(ఎన్ఎంఎంఎస్) పరీక్ష నిర్వహిస్తుందని తెలిపారు. ఈ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను ఎంపికచేసి ఐదేళ్లపాటు ఉపకార వేతనం అందిస్తూ ప్రోత్సహిస్తుందని, ప్రభుత్వ, స్థానిక సంస్థలు, ప్రభుత, ఎయిడెడ్ పాఠశాలల్లో 8వ తరగతి చదువుతున్న 593మంది విద్యార్థులు ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకోగా ఆదివారం జనగామ జిల్లాలోని జనగామ రైల్వేస్టేషన్ ప్రాంతంలోని ప్రభుత్వ హైస్కూల్ జరిగిన పరీక్షకు 150మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా 148మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. అలాగే పట్టణంలోని ధర్మకంచకు చెందిన జడ్పీబాయ్స్ పాఠశాలలో జరిగిన పరీక్షకు 178మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా 174మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. అదేవిధంగా స్టేషన్ ఘన్‌పూర్‌లోని జడ్పీ హైస్కూల్ బాలికల పాఠశాలలో జరిగిన పరీక్షకు 143మంది విద్యార్థులకు గాను 139మంది విద్యా ర్థులు పరీక్ష రాయగా, శివునిపల్లిలోని జడ్పీహైస్కూల్‌లో జరిగిన పరీక్షకు 122మంది విద్యార్థులకు గాను 121మంది విద్యార్థులు పరీక్ష రాసినట్లు తెలిపారు. మొత్తం 593మంది విద్యార్థులకు గాను 11మంది విద్యార్థులు గైర్హాజరు కాగా, 582మంది విద్యార్థులు పరీక్ష రాసినట్లు డీఈవో రాము తెలిపారు. ఈ పరీక్ష ద్వారా ఎంపికైన ప్రతిభావంతులకు ఇంటర్‌పూర్తయ్యేవరకు ఉపకార వేతనం అందిస్తారని, మెంటల్ ఎబిలిటీ(ఎంఏటీ), స్కొటిస్టిక్ అప్టిట్యూడ్ టెస్ట్ (ఎస్ఏటి) విభాగాల్లో పరీక్ష నిర్వహించారు. మెరిట్ ఆధారంగా ఉపకార వేతనానికి ఎంపిక చేస్తారని ఏసీజీఈ రవికుమార్ తెలిపారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ ఆత్మీయ సమ్మేళనం



**దేవరుప్పుల, డిసెంబరు 10 ప్రభాతవార్త :** దేవరుప్పుల మండలకేంద్రంలోని జడ్పీ పాఠశాలలో 2000-01 సంవత్సరంలో టెన్త్ చదివిన విద్యార్థులు మండలకేంద్రంలోని భార్గవి గార్డెన్స్‌లో ఆదివారం పూర్వ విద్యార్థులు ఆత్మీయత సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ ఆత్మీయత సమ్మేళనంలో చిన్ననాటి మిత్రులు ఒకే వేదికపై కలుసుకోవడంతో ఎంతో ఆనందంలో మునిగిపోయారు. చిన్ననాటి కబుర్లు చెప్పుకుంటూ వారి క్షేమ సంగతులు పంచుకున్నారు. అనంతరం వారికి విద్యాబోధన చేసిన దామోదర్‌రెడ్డి, రమేష్‌శర్మ, చంద్రారెడ్డి, యాదవరెడ్డి, నబీ సాహెబ్ మల్లికార్జున్, యాదగిరి, నర్సింహాచారి, రామ స్వామి, శరబంధం సోమారెడ్డి గురువులను పుష్పగుచ్ఛాలు అందించి శాలు వాలతో సన్మానించారు. కార్యక్రమంలో విద్యార్థులు శ్రీపాల్, ప్రశాంత్, అజయ్, రవీందర్‌రెడ్డి, ఎల్లేష్, సుమన్, యాకూబ్, నర్సింహా, రమేష్, యాకన్న, మధు, పరుశరాములు, శ్రీకాంత్, జాంభాసాయికుమార్, సుధా కర్, నిలీకాంత్, వెంకట్‌రెడ్డి, యాకస్వామి, ఉప్పలయ్య, రాజు, నరేష్, బాలరాజు, మల్లేశ్, శంకర్, యాదగిరి, కిషన్, ఉదయ్, నాగరాజు, రవి లాల్, బద్రు రవినరేష్, మహేందర్, సంధ్య, రజని వరలక్ష్మీ, సైదమ్మ, అన్నపూర్ణ, శ్రీలత, సరిత, రజిత అనంతలక్ష్మీ, ప్రేమలత, పాల్గొన్నారు.

## రెడ్‌ఫ్లాగ్ మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

**పాలకుర్తి, డిసెంబరు 10 ప్రభాతవార్త :** పాలకుర్తి మండలం రంగారెడ్డి ఎంఎల్‌పీఐ రెడ్‌ఫ్లాగ్ 10వ మహా సభలను విజయవంతం చేయాలని ఆ పాఈర్ట రాష్ట్ర కమిటీ కార్యదర్శి మరీదు ప్రసాద్ బాబు పిలుపునిచ్చారు. ఈసందర్భంగా ఆదివారం మహాసభల పోస్టర్లను స్థానిక పూర్ణానందంపేట ఎస్‌కె.చాంద్‌హాల్‌లో ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహాసభలు ఈనెల 14నుంచి 17వరకు నాలుగురోజుల పాటు విజయవాడలో జరుగుతాయని తెలిపారు. జాతీయ, అంతర్జాతీయ పరిణామాలపై చర్చలు సాగుతాయన్నారు. 14న సీపీఐ, సీపీఎం ఎంఎల్ పార్టీలుజాతీయ నాయకుల సందేశాలు ఉంటాయని, 15న వ్యవసాయరంగం సంక్షోభం, సవాళ్లు, పరిష్కారాలు అనే అంశంపై సెమినార్ నిర్వహిస్తామని, 16న కమ్యూనిస్టుల ఐక్యత, కమ్యునిస్టు పార్టీలే ప్రత్యామ్నాయం అనే అంశంపై సెమినార్, 17న భవిష్యత్ కర్తవ్యాలు, తీర్మానాల ఆమోదంతో మహాసభలు ముగుస్తాయన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు పోలవరపు కృష్ణ, సుదమల్ల భాస్కర్, భుజేందర్, వెంకటేశ్, సారయ్య పాల్గొన్నారు.



# జనగామ వార్త



## కార్పోరేట్ ఆస్పత్రులకు ధీటుగా ఆరోగ్యశ్రీపథకం

**-మాజీ ఎమ్మెల్యే కొమ్మూరిప్రతాప్‌రెడ్డి**



**బచ్చన్నపేట, డిసెంబరు 10 ప్రభాతవార్త :** బడుగు బలహీనవర్గాల ఆరోగ్యమే ధ్యేయంగా కార్పోరేట్ వైద్యానికి ధీటుగా కాంగ్రెస్ ప్రభుత్వం మెరుగైన వైద్యాన్ని అందించేందుకు రాజీవ్ ఆరోగ్యశ్రీ, మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం మహాలక్ష్మి పథకాన్ని ప్రారంభించడం జరిగిందని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరిప్రతాప్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆదివారం బచ్చన్నపేట మండలకేంద్రంలోని 30పడకల ఆస్పత్రిలో రాజీవ్ ఆరోగ్యశ్రీ మహాలక్ష్మి పథకాన్ని, ఉచిత బస్సు సౌకర్య పథకాన్ని ఆయన స్థానిక ఎంపీపీ బావండ్ల నాగజ్యోతి కృష్ణంరాజులతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంలో గడీల పాలన కొనసాగిందని, గడీల ప్రభుత్వాన్ని బద్దలుకొట్టి నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో తెలంగాణ ప్రజలు విసిగివేసారి పోయారని అన్నారు. కాంగ్రెస్‌ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి సంతకం ఇచ్చిన ఆరు గ్యారంటీలపై సీఎం రేవంత్‌రెడ్డి సంతకం చేశారని అందులో భాగంగానే ఉచిత బస్సుసౌకర్యం, ఆరోగ్యశ్రీ పథకం ప్రారంభించడం హర్షణీయం అన్నారు. ప్రజలు అభివృద్ధి సంక్షేమ పథకాలకు సహకరించి ఆదరించాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు నల్లగోని పుష్ప బాలకిషన్‌గౌడ్, పార్టీ పట్టణ అధ్యక్షులుకోడూరి మహాత్మాచారి, చెరుకూరి శ్రీనివాస్, ఎండి.మసూద్, అవదూత శ్రీనివాస్, ప్రభుత్వ వైద్యాధికారులు సిద్దార్థరెడ్డి, శ్రీనివాస్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## సోమన్న ఆలయంలో ప్రత్యేకపూజలు చేసిన ఎమ్మెల్యే



**పాలకుర్తి, డిసెంబరు 10 ప్రభాతవార్త :** పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలుపొంది కార్యకర్తల జనసందోహం తో భారీ ర్యాలీగా తొలిసారి మండలకేంద్రానికి వచ్చిన ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి ప్రముఖ ప్రసిద్ధిగాంచిన పుణ్య క్షేత్రమైన స్వయంభూ శ్రీ చండికాసమేత సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఆదివారం ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం దేవ స్థాన వేదపండితులు ఎమ్మెల్యే యశస్వినిరెడ్డికి స్వామివారి తీర్థప్రసాదాలు అందించి శేషవస్త్రాలు అందించి ఆశీర్వచనం అందించారు. కార్యక్రమంలో దేవాలయ ఈవో లక్ష్మీప్రసన్న, అర్చకబృందం తదితరులు పాల్గొన్నారు.

# దామెరవాయి ఎస్టీ కాలనీలో దారుణం

**-పేదోడి గుడిసెకు నిప్పంటించిన దుండగులు**

**-నిప్పు పెట్టిన అగంతులపై పోలీసులకు ఫిర్యాదు**

**-దుర్ఘటనను ఖండించిన గ్రామస్తులు**





**మేడారం, ప్రభాతవార్త :**

గుర్తు తెలియని దుండగులు మేస్త్రీ నివసిస్తున్న గుడిసెకు నిప్పు పెట్టిన ఉదాంతం దామెరవాయిలో ఆదివారం చోటుచేసుకుంది. ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలం దామెరవాయిలో పనుల కోసం గద్దం గణేష్ దామెరవాయి వచ్చాడు. ఎస్టీ కాలనీలో గుడిసె వేసుకుని ఉంటున్నాడు. తాపీ మేస్త్రీగా పనులు నేర్చుకున్న గణేష్ బ్రతుకుదెరువు లేక కుటుంబం ఇబ్బందులు పడేది. కుటుంబసభ్యులను ఆ ఊరిలోనే వదిలేసి గత ఏడాది ఇక్కడికి ఒక్కడే వచ్చాడు. అతని పనితనం బాగుండడంతో దామెరవాయిలో చాలా మంది చేరదీసారు. ఇతనితో ఇండ్లు కట్టించుకున్నారు. అందరితో కలిసి మెలిసి ఉండేది. చాలా మంచి వ్యక్తిని ఎస్టీ కాలనీ ప్రజలు గ్రామస్తులు ఇతర గ్రామాల ప్రజలు గణేష్ మేస్త్రీ మంచితనాన్ని ఆదరించేంది. బాధితుడి ఊరికి దూరంలో పంట సాగుచేసుకుని కపలా ఉంటున్నాడు. ఉదయమే పంట చేను వద్దకు వెళ్ళి కోతుల బెడదను నుండి పంటను కాపాడేందుకు కాపలా ఉండేది. సాయంత్రం ఆరు గంటలకు గ్రామంలోకి వచ్చేది. రోజు వారి దినచర్యలో భాగంగా ఆదివారం కూడా వెళ్ళాడు.

**-మంటలను ఆర్పిన గ్రామస్తులు**

గుడిసెకు నిప్పు పెట్టిన దుండగులు మంటలు ఎగిసి పడడంతో పక్క ఇండ్ల వారు చూసి కేకలు వేశారు. గుడిసె వద్ద లేని సమయాన్ని చూసుకుని గుడిసెకు నిప్పు పెట్టారు. గాలి లేకపోవడంతో తాటికమ్మల గుడిసె అయినందు వలన మెల్లగా అంటుకుని మంటలు లెగిసాయి మంటలు మండడం చూసి గ్రామస్తులు కేకలు పెట్టారు. ఎస్టీ కాలనీవాసులతో పాటు గ్రామంలోని వారంతో ఆ గుడిసె వద్దకు చేరుకున్నారు. మంటలను ఆర్పి గుడిసె వంట సామాగ్రిని, బట్టలను తీసేందుకు ప్రయత్నం చేశారు. మంటలు బాగా రావడంతో లోపటికి వెళ్లేందుకు వీలు కలగలేదు. పక్కనే గల దొడ్డిలో మేకలను కట్టి వేశారు. ఈ మంటల దాడికి మేకలు కేకలు వేస్తున్నాయి. ఆ విషయాన్ని గమనించిన గ్రామస్తులు మేకలను బయటకు వెళ్లగొట్టారు. ఈ సంఘటనపై అందరూ మండి పడ్డారు. స్థానికులు పోలీసు స్టేషన్‌ను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. మేకలను బయటకు వెళ్లగొట్టకపోతే మేకల దొడ్డి చుట్టూ మంటలు వ్యాపించేది. ఆ మంటల్లో మేకలు దుర్మరణం చెందేది. దీంతో బాధితులు భారీగా నష్టం వాటిల్లింది. బట్టలన్ని కలిపోయాయి. వంట సామాగ్రి సైతం మంటల్లో కాలిపోవడంతో బాధితుడు భారీగా నష్టపోయాడని తెలుస్తుంది. బాధితుడిని ఆదుకుని ఇందిరమ్మ ఇండ్లు ఇప్పించాలి. ఇండ్లు కాలిన బాధితుడికి ఇందిరమ్మ ఇండ్లు ఇప్పించి తగిన సాయం చేయాలని గ్రామస్తులు కొండాయి నర్సింహులు, పర్షిక నాగరాజు, బాగె నర్సింహులు, పూనెం నర్సింహులు, బాధితుడికి చుట్టు పక్కల గ్రామాల ప్రజలు సహాయ సహకారాలు అందించాలని ఎస్టీ కాలనీ వాసులు కోరారు.

## కొట్టుకుపోయిన కొండాయిరోడ్డు ..!

**-నిధులు నీళ్ళ పాలు .. ప్రజలకు కష్టాల పాలు**

**--వాగుపై రోడ్డు లేక రవాణా కష్టాలు**

**-ఇసుక బస్తాలు వేసినా వరద తాకిడికి కొట్టుకుపోయిన వైనం**

**-అధికారులు ప్రత్యేక చొరవ చూపాలి**



**మేడారం, ప్రభాతవార్త :**

అడవి గ్రామాల ప్రజలకు వాగులు ఉప్పొంగడం తాత్కాలికంగా నిర్మించిన మట్టి రోడ్లు కొట్టుకుపోవడం వంటి సంఘటనలు పరిపాటిగా జరుగుతున్నాయి. అడవి ప్రాంతంలో ఉంటున్న ఊరట్టం, దొడ్ల, కొండాయి గ్రామాల పరిస్థితి ఇదే విధంగా తయారైంది. వాగుపై తాత్కాలికంగా మట్టితో రోడ్డును నిర్మించారు. రోడ్డుకు ఇరువైపులా ఇసుక బస్తాలతో రివిట్‌మెంట్ చేశారు. ఇటీవల కురిసిన పెను తుఫాన్ కారణంగా వర్షాలకు వరద ప్రవాహం పెరిగింది. జంపన్నవాగు వరద పెరగడంతో తాత్కాలికంగా మట్టితో నిర్మించిన రోడ్డు తెగి పోయింది. మట్టి కట్టకు ఇరువైపులా అమర్చిన ఇసుక బస్తాలు సైతం చెల్లా చెదురుగా కొట్టుకుపోయాయి. లక్షలాది రూపాయలతో తాత్కాలికంగా గ్రామస్తులు దాటి వెళ్ళేందుకు మట్టి రోడ్డును వేశారు. కానీ వేసిన వారం రోజులకే వరద పెరిగి మట్టి తెగిపోయింది. ప్రజలకు మాత్రం కష్టాలు తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వాగుపై వేసిన రోడ్డు లేక అవతలికి వెళ్ళాలంటే కష్టాంగా ఉందంటున్నారు. సంబంధిత శాఖ అధికారులు కానీ, జిల్లా అధికారులు కానీ ప్రత్యేక చొరవ చూపితేనే మళ్ళీ రోడ్డు నిర్మాణం చేపట్టి రవాణా మార్గాలను కల్పించాలని దొడ్లకొండాయి ప్రజలు కోరుతున్నారు. పస్ర నుండి నార్లాపురం మీదుగా ఊరట్టం ద్వారా దొడ్ల కొండాయి గ్రామాలు పేర్కొనేందుకు సౌకర్యంగా ఉంటుంది. అటవీ శాఖ ఆటంకం వలన ఊరట్టం నుండి దొడ్లకు వెళ్ళే నిర్మాణం పనులు నిలిచిపోయాయి. కల్వర్టులు వంతెనల నిర్మాణం సైతం ఐదేండ్ల సంవత్సరాల కాలంగా నిలిచిపోయాయి. అడవి గ్రామాల్లో ఉంటున్న ప్రజలకు రవాణా కష్టాలు తప్పడం లేదంటున్నారు.

## గిరిజన నిరుద్యోగ యువతులు(బాలికలు) అభ్యర్థులకు సువర్ణ అవకాశం

**ఏటూరునాగారం రూరల్,ప్రభాతవార్త:**

సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ, ఏటూరునాగారం ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో గల గిరిజన నిరుద్యోగ యువతలు(బాలికలు) అభ్యర్థులకు నిర్మాణ్ సంస్థ, హైదరాబాద్ వారి ద్వారా యూత్ ట్రైనింగ్ సెంటర్, జాకారం, ములుగు జిల్లా నందు 2 నెలలు వెబ్ మొబైల్ అప్లికేషన్ కోర్స్ నందు ఉచిత శిక్షణ ఇవ్వబడును అని ఏటూరునాగారం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ యొక్క శిక్షణ కోర్సులో హెచ్‌టీఎంఎల్, జావా, జావా స్క్రిప్ట్, పిహెచ్‌పి, సిఎస్ఎస్, బూట్ స్ట్రాప్ ఈ సాఫ్ట్ వేర్ రంగములు నేర్పించడం జరుగుతుందని, శిక్షణ అనంతరం సాఫ్ట్ వేర్ కంపెనీల నందు ఉద్యోగ అవకాశాలు కల్పించబడును అని తెలిపారు. ఈ శిక్షణ కాలంలో ఉచిత వసతి సౌకర్యం, నాణ్యమైన పౌష్టికాహారం, ఇంటర్నెట్ సదుపాయంతో అధునాతన కంప్యూటర్ ల్యాబ్, గ్రంథాలయం, రోజు వారి వార్త పత్రిక, అనుభవజ్ఞులైన బోధన సిబ్బందిచే శిక్షణ, శిక్షణ కోర్సు మెటీరియల్ సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ శిక్షణ కొరకు అర్హులుగా గిరిజన నిరుద్యోగ మహిళలు అయి ఉండాలని, వయస్సు 18 నుండి 30 సంవత్సరాలలోపు వయస్సు కలిగి ఉండవలెను అని, ఏదైనా రంగంలో డిగ్రీ, ఆ పైనా ఉత్తీర్ణత కలిగి ఉండాలని, ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో వారై ఉండాలని సూచించారు. కావున ఆసక్తి కలిగిన గిరిజన నిరుద్యోగ యువతులు అభ్యర్థులు తమ యొక్క విద్యా ధ్రువ పత్రములు తీసుకొని ఈనెల 16వ తేదీ శనివారం యూత్ ట్రైనింగ్ సెంటర్ జాకారం నందు జరిగే ఇంటర్వ్యూకు హాజరు కాగలరని తెలిపారు. ఏదైనా సమాచారం కొరకు అయా మండలాల వారీగా ఫోన్ చేసి పూర్తి వివరాలు తెలుసుకోగలరని, ఏటూరునాగారం, వాజేడు వారు 9490341911 నెంబర్‌కు, మంగపేట, కన్నాయిగూడెం, తాడ్వాయి వారు నెంబర్‌కు, గోవిందరావుపేట, ములుగు, వెంకటాపూర్(రామప్ప) వారు 79816 33716 నెంబర్‌కు ఫోన్ చేసి పూర్తి వివరాలు తెలుసుకోగలరని తెలిపారు.

## ఉద్యోగ విరమణ పొందిన పోస్ట్ సూపరింటెండెంట్ సమాల రవికి సన్మానం



**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :**

భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో జగిత్యాల పోస్ట్ ఆఫీస్ కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా పనిచేసి ఈరోజు పదవి విరమణ చేసిన సమాల రవీంధర్‌ను వారి యొక్క మిత్రులు మాజీ కౌన్సిలర్ రాష్ట్ర ఉపాధ్యాక్షులు ఎసిఎస్ రాజు ఘనంగా సన్మానించారు. అక్కినపెల్లి కాశీనాథం, గదాసు భూమన్న, సీనియర్ నాయకులు అక్కినపెల్లి రవి, ఎడమల వెంకన్న, పురుషోత్తం రావు, సంపత్‌రావు, కొత్తకొండ బలన్న, తదితరులు పాల్గొన్నారు.

## న్యాయ శ్రాసంలో పట్టా పొందిన మల్యాల యువతి



**మల్యాల,ప్రభాతవార్త :**

మల్యాల మండల కేంద్రానికి చెందిన మునుగూరి అనూష మూడు సంవత్సరాల న్యాయ శాస్త్ర విభాగంలో పట్టుదలతో చదివి ఉత్తీర్ణత సాధించి పట్టా సాధించింది. కరీంనగర్ శాతవాహన యూనివర్సిటిలో 2020లో ఎల్ఎల్‌బి కోర్సులో చేరి 2023లో ఉత్తీర్ణత సాధించగా, ఈ మేరకు ఆమె హైదరాబాద్‌లోని తెలంగాణ హైకోర్టులో గల బార్ కౌన్సిల్‌లో కూడా సభ్యత్వం తీసుకుంది. ఇదిలా ఉండగా, మల్యాలకు చెందిన యువతి ఎల్ఎల్‌బిగా రాణించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

## గ్రామీణ ప్రాంత జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

**-ఏటూరునాగారం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎండి.అప్జల్**



**ఏటూరునాగారం రూరల్,ప్రభాతవార్త:**

గ్రామీణ ప్రాంతాలలో జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని ఏటూరునాగారం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎండి అప్జల్ అన్నారు. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్కని రాష్ట్ర రాజధాని హైదరాబాదులో ఆదివారం ఏటూరునాగారం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎండి.అప్జల్ మర్యాదపూర్వకంగా కలిసి పూల బుక్కే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అర్హులైన జర్నలిస్టులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని, ఇంటి స్థలాలు ఇవ్వాలని, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టించి ఇవ్వాలని, ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి నిధులు కేటాయించాలని విన్నవించారు.

# సంస్కరణ వాద పైరవీ సంఘాలను ఓడించాలి



**భూపాలపల్లి, డిసెంబర్10, ప్రభాతవార్త**
సింగరేణిలో సంస్కరణ వాద పైరవీ సంఘాలను గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఓడించాలని తెలంగాణ గోదావరిలోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరి చంద్రగిరి శంకర్ కోరారు. ఆదివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ సింగరేణి పరిశ్రమలో కార్మికుల సంఖ్య లక్షా 15 వేల మంది ఉండగా సంస్కరణలను అమలు చేయటం వలన 1998 నుండి వారి సంఖ్య తగ్గించటం జరిగిందని అన్నారు. జాతీయ సంఘాలు, పాలక ప్రభుత్వాలు సింగరేణి ఎన్నికలు అనగానే కార్మికులు గుర్తుకు వస్తారని, ప్రస్తుతం వారి విధానాల మూలంగా కార్మికుల సంఖ్య 39వేలకు చేరిందని, కాంట్రాక్ట్ కార్మికుల సంఖ్య 30 వేలకు చేరిందని అన్నారు. జాతీయ సంఘాలు కార్మికుల హక్కులను పోగొట్టడం జరిగిందని, ఉత్పత్తిపై ఉన్న శ్రద్ధ కార్మికుల హక్కుల విషయంలో లేకుండా పోయిందని అన్నారు. సింగరేణిలో వారసత్వ ఉద్యోగాలను కొనసాగించటంతో పాటు నూతన ప్రాజెక్టులను చేపట్టి నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలను మెరుగుపరచాలని డిమాండ్ చేశారు. అంతే కాకుండా బొగ్గు ఉత్పత్తి ప్రక్రియలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు ఈ ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించాలని కోరారు. ఇన్‌కంటాక్స్ నుండి మినహాయింపు ఇవ్వాలని, ప్రతి కార్మికునికి 250 గజాల ఇంటి స్థలం కేటాయించాలని కోరారు. రిటైర్‌మెంట్ అయిన కార్మికులకు 1996 నుండి 2023 వరకు పెన్షన్‌ను పెంచాలని, కాంట్రాక్ట్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని చంద్రగిరి శంకర్ డిమాండ్ చేశారు.

# టీబీజీకేఎస్ గెలుపు కోసం పని చేస్తాం



**భూపాలపల్లి, డిసెంబర్10, ప్రభాతవార్త**
భూపాలపల్లి పట్టణంలోని టీబీజీకేఎస్ బ్రాంచీ కార్యాలయంలో ఆదివారం బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ బడితెల సమ్మయ్య ఆదేశాల మేరకు పిట్ సెక్రటరీ కొచ్చెర్ల రవికుమార్, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ అన్నాడి మల్లారెడ్డి, మైనింగ్ స్టాఫ్ ఇంచార్జీ గడిపే చక్రపాణి, సీనియర్ అసిస్టెంట్ రూప్‌సింగ్ , బ్రాంచీ నాయకులు సురేష్, అసిస్టెంట్ పిట్ సెక్రటరీ మొగిలి, టెంపుల్ కమిటీ చైర్మన్ అసారి శ్రీనివాస్, మైన్స్ కమిటీ మెంబర్లు కోటేష్, కలువల రమేష్, గోల్కొండ రాజు, పుట్టపాక అశోక్, లింగాల రవి తదితరులు హాజరై టీబీజీకేఎస్ గెలుపు కోసం చర్చించటం జరిగింది. కారుణ్య నియమకాల్లో ఆడపిల్లలకు ఉద్యోగాలు, తెలంగాణ ఇంక్రిమెంట్, లాభాల వాటా 32 శాతం, డబుల్ బెడ్ రూం ఇండ్లు వంటి అనేక హక్కులను సాధించి పెట్టడం జరిగినందున కార్మికులు టీబీజీకేఎస్‌ను గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు.

## నంది అవార్డు అందుకున్న రామాచారి




**భూపాలపల్లిరూరల్, డిసెంబర్10, ప్రభాతవార్త**
భూపాలపల్లిరూరల్ మండలం పెద్దాపూర్ గ్రామానికి చెందిన కసుబోజుల రామాచారి నంది అవార్డు అందుకున్నారు. తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమంలో పలు రంగాలలో విశేష కృషి చేసిన వారికి నంది అవార్డులను ప్రధానం చేశారు. ఇందులో భాగంగా పెద్దాపూర్ గ్రామంకు చెందిన కసుబోజుల రామాచారి హన్మకొండ పట్టణంలో జోతిష్య, వాస్తు, పంచాంగ పురోహిత రంగంలో అత్యంత ప్రతిభ కనబరిచాడు. ఆయన ప్రతిభను గుర్తించి నంది అవార్డును అందజేయటం జరిగింది.

## ఐఎన్‌టియుసి ఆధ్వర్యంలో బాయిబాట

**భూపాలపల్లి, డిసెంబర్10, ప్రభాతవార్త**
భూపాలపల్లి ఏరియాలోని గనులు, డిపార్ట్‌మెంట్‌లలో ఈనెల 11 నుండి 15 వరకు బాయిబాట కార్యక్రమంను నిర్వహించటం జరుగుతుందని ఐఎన్‌టియుసి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ జోగ బుచ్చయ్య వెల్లడించారు. ఈనెల 27న సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో ఈ బాయిబాట కార్యక్రమంను నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈనెల 11న కెటికె 6, ఎస్అండ్‌పిసీ, 12న కెటికె 1, జీఎం ఆఫీస్, 13న కెటికె ఓసీపీ 02, ఎంవిటీసీ, 14న కెటికె 5, వర్క్‌షాప్, 15న కెటికె 8, ఏరియా ఆసుపత్రిలో బాయిబాట కార్యక్రమం నిర్వహిస్తున్నందున ఐఎన్‌టియుసి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

## ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు సన్మానం

**చందుర్తి, ప్రభాతవార్త.**
వేములవాడ శాసన సభ్యులుగా గెలుపొందిన ఆది శ్రీనివాస్‌ను చందుర్తి మండలం బండపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం సన్మానించారు. ఆది శ్రీనివాస్ ఎమ్మెల్యేగా గెలుపొందడంతోపాటు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆది శ్రీనివాస్‌ను సన్మానించి, అభినందనలు తెలిపారు. బండపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి అధిక మెజారిటీ రావడంతో ఆది శ్రీనివాస్ స్థానిక నాయకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు ముస్కు పద్మ మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ కటకం మల్లేశం, మాజీ ఉప సర్పంచ్ కొండ బాలకృష్ణ గౌడ్, నాయకులు లింగంపల్లి బాబు, ఎండి.అజీం, ఏనుగుల లచ్చిరెడ్డి, పల్లపు ఇసాక్, లక్ష్మారెడ్డి, లచ్చయ్య, అన్వర్, ఆనందం, గోపి, కరుణాకర్, హన్మంత్, రాజు తదితరులున్నారు.

## ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్‌కు ఘన స్వాగతం

**పాలకుర్తి, ప్రభాతవార్త.**
రామగుండం శాసన సభ్యులుగా గెలిచి మొదటి సారి హైదరాబాద్ నుంచి రామగుండంకు వచ్చిన రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్‌కు బసంతనగర్‌లో పాలకుర్తి మండల కాంగ్రెస్ నాయకులు భారీ స్వాగతం పలికారు. మధ్యాహ్నం 4గంటల ప్రాంతంలో మక్కాన్‌సింగ్ బసంతనగర్‌కు చేరుకున్నప్పటికీ ఉదయం నుంచే నాయకులు, కార్యకర్తలు బసంతనగర్ బస్టాండ్ వద్ద, హెచ్‌కెఆర్ టోల్ గేట్ వద్ద స్వాగతం పలికేందుకు తరలివచ్చారు. మక్కాన్‌సింగ్‌కు వచ్చిన అనంతరం కాంగ్రెస్ నాయకులు, శ్రేణులు, ప్రజాప్రతినిధులు ఆయనకు శాలువాలతో, పూలమాలలతో సత్కరించారు. మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. నాయకులు పోటీ పడి శాలువాలతో, పూలమాలలతో సత్కరించారు. బసంతనగర్ కూడలి వద్ద హోటల్ గంగమ్మ, మేకల దీప, మేకల అనిల్ మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌కు పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించారు. టపాసులు కాల్చి, నాయకులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. కేశోరాం కార్మిక నాయకులు మక్కాన్‌సింగ్‌కు రైతు నాగలి బహుకరించారు. కార్మిక నాయకులు గజమాలలతో సత్కరించి స్వీట్లు పంచుకున్నారు.




## తెలంగాణ ఉద్యమకారులను కాంగ్రెస్‌పార్టీ ఆదుకోవాలి

**- సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్షులు గట్టయ్య, రాజన్న**

**భూపాలపల్లి రూరల్, డిసెంబరు 10ః**
తెలంగాణ ఉద్యమకారులను కాంగ్రెస్ పార్టీ ఆదుకోవాలని ఉద్యమకారుల ఫోరం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్ష, ఉపాధ్యక్షులు ల్యాదండ్ల గట్టయ్య యాదవ్, బోయిని రాజన్న యాదవ్‌లు స్పష్టం చేశారు. శనివారం కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు సోనియాగాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని అంబేద్కర్, జయశంకర్ విగ్రహాలకు పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సీమ శ్రీనివాస్ పిలుపు మేరకు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతూగా నిలిచామని పేర్కొన్నారు. అధికారంలోకి వస్తే ఉద్యమకారులకు 250 గజాల స్థలం, ప్రభుత్వం ఉద్యోగంతో పాటు రూ. 25వేల ఆర్థిక సాయం అందిస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చాలని కోరారు. అలాగే ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు, హెల్త్‌కార్డులు, పెన్షన్‌లు మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోలోజు సత్యనారాయణ, ముదుతనపల్లి ప్రభాకర్, బడితల స్వామి, యశోద, సరస్వతి, సారయనయ, రాజిరెడ్డి, శంకర్, ఒదేలు, లక్ష్మణ్, లచకవయ్య, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## ఐఎన్‌టియుసిలో చేరుతున్న వారితో జాగ్రత్త...

**గనుల వద్ద ఏఐటియుసి పోస్టర్ విడుదల**

**భూపాలపల్లి, డిసెంబర్10, ప్రభాతవార్త**
తమ అవసరాల కోసం ఐఎన్‌టియుసిలో చేరుతున్న వారితో జాగ్రత్తగా ఉండాలని ఇటీవల భూపాలపల్లి అసెంబ్లీకి కాంగ్రెస్ పార్టీ నుండి గెలిచిన గండ్ర సత్యనారాయణరావును ఏఐటియుసి బ్రాంచీ కమిటీ కోరింది. భూపాలపల్లి ఏరియాలోని గనులు, డిపార్ట్‌మెంట్‌ల వద్ద ఏఐటియుసి పేరుతో వాల్‌పోస్టర్లు వేయటం జరిగింది. టిఆర్ఎస్, టీబీజీకేఎస్ దోపిడిని జీర్ణించుకోలేక మీరు ఇచ్చిన 20 సింగరేణి హామీలను గౌరవించి అసెంబ్లీకి పంపటం జరిగిందని, గత ఎంఎల్ఎల మాదిరిగా కాకుండా దొంగలను, దోపిడిదారులను దరి చేరకుండా న్యాయంగా వ్యవహరిస్తారనే నమ్మకంతో కార్మికులు ఉన్నారని పేర్కొన్నారు. గత మదుసూదనాచారి అవసరం తీరాక గండ్ర వెంకటరమణారెడ్డి వంచన చేరి ఆయన అవసరం తీరాక ఇప్పుడు ఐఎన్‌టియుసిలో చేరుతున్న వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆ వాల్‌పోస్టర్‌లలో కోరారు. కొంత మంది టీబీజీకేఎస్‌లో పనిచేసిన వారు ఏఐటియుసిలోకి వస్తామంటే తిరస్కరించగా అవకాశవాదులు ఐఎన్‌టియుసిలో చేరటం జరిగిందని అన్నారు. టీబీజీకేఎస్, ఐఎన్‌టియుసి నాయకులు వేర్వేరు కాదని, టీబీజీకేఎస్ పూర్తిగా పతనం అయినమైనట్లే అని కార్మికులు గుర్తించి వచ్చే గుర్తింపు సంఘం ఎన్నికల్లో కార్మిక పక్షాన పోరాటం చేసే ఏఐటియుసిని గెలిపించాలని ఆ వాల్‌పోస్టర్‌లో కోరటం జరిగింది.

## నేడు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ విజయోత్సవ ర్యాలీ

**భూపాలపల్లి, డిసెంబర్10, ప్రభాతవార్త**
భూపాలపల్లి ఎంఎల్ఏగా కాంగ్రెస్ అభ్యర్థి గండ్ర సత్యనారాయణరావు గెలిచి ప్రమాణ స్వీకారం అనంతరం భూపాలపల్లికి వస్తున్న క్రమంలో సోమవారం విజయోత్సవ ర్యాలీ నిర్వహించటం జరుగుతుందని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్ ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు కెటికె 5వ గని కమాన్ నుండి హనుమాన్ దేవాలయం వరకు విజయోత్సవ ర్యాలీ, అనంతరం పార్టీ కార్యాలయంలో సన్మాన సభ చేపడుతున్నందున కాంగ్రెస్, అనుబంద సంఘాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి రావాలని కోరారు.

# రోడ్డు ఇలా నడిచి వెళ్లేదేలా..!

**-ఇంకేన్నాళ్ళీ కష్టాలు -శ్రీరామ విలాస్ బజార్లో నత్తనడకన రోడ్డు విస్తరణ పనులు**

**-రోడ్డుపై కంకర, ఇసుక, ఇటుకలతో ప్రజల ఇక్కట్లు**



**మరిపెడ, డిసెంబర్10, ప్రభాతవార్త**

మున్సిపల్ కేంద్రంలోని శ్రీరామవిలాస్ బజార్ నందు రోడ్డువిస్తరణ పనులు గత కొంతకాలం నుండి నత్తనడకన కొనసాగుతున్నాయి. రోడ్డు విస్తరణ 40ఫీట్లు కొరకు మున్సిపల్ అధికారులు ఇండ్లకు, దుకాణాలకు మార్కింగ్ చేసి సుమారు 9నెలలు గడిచిన పనులు మాత్రం పూర్తి కాకపోవడంతో ప్రజలు నానా తంటాలు పడుతున్నారు. బస్టాండ్ ఎదురుగా శ్రీరామవిలాస్ బజార్ ప్రధానమైన రహదారి కావడంతో ఈవీదిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల మోడల్ స్కూల్, ఠాగూర్ జూనియర్ కళాశాల, మాంట స్సోరి స్కూలు ఉండడంతో నిత్యం వేలాదిమంది విద్యార్థులతో పాటు ప్రజలు నడుస్తుంటారు. ఈ వీదిలో ఇంటి నిర్మాణం కొరకు తెచ్చిన ఇటుక, కంకర, ఇసుక, రోడ్డుపై పోయడంతో ఇటు ప్రజలు అటు విద్యార్థులు నడవలేని దుస్థితి నెలకొంది. ఈదారి గుండా వెళ్లడానికి ప్రజలకు ప్రాణసంకటంగా మారింది. ఈ రోడ్డు గుండా సాఫీగా ఎప్పుడు వెళ్తామోనని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేందుతున్నారు. మహిళలు నిత్యవసర సరుకుల కొరకు వెళ్లేటప్పుడు మురికి నీళ్లలో ఎప్పుడు పడిపోతామోనని బిక్కుబిక్కుమంటూ ప్రయాణం చేస్తున్నారు. పిల్లలు, వృద్దుల మురికి బురదలో పడి గాయాలైన సంఘటనలు కోకొల్లలుగా ఉన్నాయి. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి రోడ్డు విస్తరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని స్థానికులు వేడుకుంటున్నారు.

## ఎమ్మెల్యే రామచంద్రునాయక్‌ను సన్మానించిన సిపిఐ నాయకత్వం

**కురవి, డిసెంబర్10, ప్రభాతవార్త**

ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో డోర్నకల్ ఎమ్మెల్యేగా కాంగ్రెస్ పార్టీ నుండి విజయం సాదించిన డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్‌ను సిపిఐ ఆధ్వర్యంలో ఆదివారం సన్మానించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రునాయక్



నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ పేద బడుగబలహీన వర్గాలకు చేయూతనందిస్తూ డోర్నకల్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికై ప్రణాళికబద్ధంగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కరణం రాజన్న, గీతసంఘం రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బండారి రమేష్, కన్నె వెంకన్నలు ఉన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

**- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు**
**- పెద్దపల్లి ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసి పెద్దపల్లికి వచ్చిన చింతకుంట విజయ రమణారావు**
**కాంగ్రెస్ శ్రేణుల ఘన స్వాగతం**

పెద్దపల్లి, ప్రభాతవార్త.



సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి నుంచి ప్రారంభమైన విజయోత్సవ ర్యాలీ సుల్తానాబాద్, పెద్దపల్లి పట్టణ ప్రధాన కూడలీల నుంచి బస్టాండ్ మీదుగా వేలాది మందితో పెద్ద ఎత్తున బైక్ ర్యాలీతో కొనసాగింది. ప్రమాణ స్వీకారం చేసి మొదటి సారిగా పెద్దపల్లికి రావడంతో ఎమ్మెల్యే విజయ రమణారావును కాంగ్రెస్ నాయకులు పూలమాలలతో శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణా రావు మాట్లాడుతూ పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించిన నియోజక వర్గ ప్రజలందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సోనియా గాంధీ ప్రవేశ పెట్టిన ఆరు గ్యారెంటీపథకాలను నియోజక వర్గంలోని ప్రజలకు అందేవిధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లుగా ప్రభుత్వం ఏర్పడ్డ వెంటనే రెండు గ్యారెంటీలను అమలు చేశారని అన్నారు. 100 రోజుల్లో మిగతా 4 గ్యారెంటీలు అమలు చేసి చూపిస్తామని అన్నారు. పెద్దపల్లి బస్టాండ్‌లో మహిళ పథకం కింద మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు, జడ్పిటిసి మినుపాల ప్రకాష్ రావు, రాష్ట్ర నాయకులు కోట శ్రీనివాస గౌడ్, గోపగాని సారయ్య గౌడ్, అంతటి అన్నయ్య గౌడ్, భూషణవేణ రమేష్ గౌడ్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు కలవల శ్రీనివాస్, బొడ్డుపల్లి శ్రీనివాస్, సురేష్ గౌడ్, సునీల్ గౌడ్ తదితరులున్నారు.

## మంత్రి శ్రీధర్‌బాబును, ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.**

హైదరాబాద్‌లో సోమవారం రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబును, అదేవిధంగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌ను కాంగ్రెస్ పార్టీ యైటింక్లయిన్‌కాలనీ పట్టణ అధ్యక్షుడు గుండేటి రాజేష్, 18వ డివిజన్ ఇన్‌ఛార్జి దేవనపల్లి చక్రపాణి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి పూలబొకే అందజేసి, శాలువా కప్పి ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. కలటిసిన వారిలో నాయకులు అవినాష్, సారయ్య నాయక్, పూర్ణ



చందర్, సంపత్, శ్రీనివాస్, శేఖర్ తదితరులున్నారు.





## ఎమ్మెల్యే దంపతులకు సన్మానం



**మహబూబాబాద్, డిసెంబర్10, ప్రభాతవార్త**

మహబూబాబాద్ ఎమ్మెల్యేగా భూక్య మురళీనాయక్ ఎన్నికైన తర్వాత మొదటిసారిగా మహబూబాబాద్‌కు వచ్చిన ఎమ్మెల్యే దంపతు లను పార్టీ క్యాంపు కార్యాలయంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ముస్తాఫా శాలువాతో సత్కరించారు. మహబూబాబాద్‌ను అభివృద్ధి పథంలో నడిపించాలని కోరారు.

## ఎమ్మెల్యేను కలిసి శుభాకాంక్షలు తెలిపిన మండల నాయకులు

**గార్ల, డిసెంబర్10 ప్రభాతవార్త:**

నూతనంగా ఎన్నికైన ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్యను మండల కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలుసుకొని శుభా



కాంక్షలు తెలిపారు. కొత్తగూడెం జిల్లా పరిషత్ క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఆయనను కలుసుకొని పుష్పగుచ్చాలు అందించి శాలువా, పూలమాలలతో శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతు అధికారంలోకి రాగానే ఇచ్చిన మాటప్రకారం మహలక్ష్మీ పథకం ద్వారా ఉచితబస్సుప్రయాణం, 10లక్షల రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్యఖర్చులు అందించే రెండు గ్యారంటీ పథకాలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అమలుకు శ్రీకారం చుట్టారన్నారు. ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆద్వర్యంలో ఇల్లందు నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేయనున్నార న్నారు. ఈకార్యక్రమంలో మాజీఎంపిపి, ముల్కనూరు ఎంపిటిసి మాళోత్ వెంకట్‌లాల్, పార్టిజిల్లా నాయకులు గుండా వెంకటరెడ్డి, సొసైటి డైరక్టర్ శీలంశెట్టి ప్రవీణ్‌కుమార్, బాణోత్ హతీరాంనాయక్, తదితరులున్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎన్‌ఎంఎంఎస్ పరీక్ష

**మహబూబాబాద్‌రూరల్, డిసెంబర్10, ప్రభాతవార్త**

జిల్లాలోని ఎన్‌ఎంఎంఎస్ నేషనల్ మీన్స్ మినిట్స్ కం మెరిట్ కం స్కాలర్‌షిప్ పరీక్ష ప్రశాంతంగా ముగిసిందని జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు ఆదివారం తెలిపారు. జిల్లాలోని మొత్తం నాలుగు సెంటర్ లలో విద్యార్థులు పరీక్షలు రాశారు. మహబూబాబాద్ పట్టణంలోని జెడ్‌పిహెచ్‌ఎస్ బాలికల పాఠశాల యందు 158మంది అలాట్‌మెంట్ కాగా 154మంది హాజరు కా4గా నలుగురు గైర్హాజరయ్యారు. ప్రభుత్వ పాఠశాల యందు 156మంది విద్యార్థులు అలాట్‌మెంట్ కాగా 152మంది హాజరుకాగా నలుగురు గైర్హాజరయ్యారు. అలాగే తొర్రూరు పట్టణంలో జెడ్పిహెచ్‌ఎస్ పాఠశాల యందు 176మంది అలాట్‌మెంట్ కాగా 171మంది హాజరుకాగా ఐదుగురు గైర్హాజరయ్యారన్నారు. ఇలాంటి పరీక్షల వల్ల విద్యార్థులకు కాంపిటేషన్ పరీక్షలపై పట్టు పెరుగుతుందని తద్వారా స్కాలర్‌షిప్ వస్తుందని అన్నారు. ఆయన వెంట ఎసిజిఈ మందుల శ్రీరాములు, ఫ్లైయింగ్‌స్క్వాడ్ సంపత్‌రెడ్డి పాల్గొన్నారు.




# ఘనంగా అయ్యప్ప స్వామి పూజ

**తొర్రూరు, డిసెంబర్ 10, ప్రభాతవార్త,**
డివిజన్ కేంద్రంలోని పాటి మీది అయ్యప్ప స్వామి దేవాలయంలో ఆదివారం కన్నె స్వాముల పూజను ఘనంగా నిర్వహించారు. పూజను సీనియర్ గురుస్వామి మాజేటి నరసింహారావు, ఆలయ నిర్వాహకులు గురుస్వామి రేణికుంట్ల శివ, ఆధ్వర్యంలో నిర్వహించారు. అయ్యప్ప స్వామి ఉత్సవ మూర్తికి పంచామృతాభిషేకం, సగంధ ద్రవ్యాలు, పసుపు కుంకుమ విభూది గంధం వివిధ రాకల పుష్పాలతో స్వామి వారికి అభిషేకాలు నిర్వహించారు. కన్నె స్వామిల పూజా విధానం తో పాటు మండల కాలము దీక్ష నిమమావళిని వివరించారు. అయ్యప్ప స్వామి మహత్యంను 18 మెట్ల విశిష్టతను తెలిపారు. అయ్యప్ప స్వామికి మొదటిసారి మాలదారణ ధరించిన కన్నె స్వామి ఇష్టమని తెలిపారు. ఎంతో నిష్టతో 41 రోజులు దీక్షను చేసి ఇరుముడితో పదురేట్టాంబడి ఎక్కి స్వామి వారికి నెమ్మభిషేకం చేసుకుని ఇంటికి వచ్చిన తరావ్త మాల విసర్జన చేసుకోవాలని సూచించారు. అప్పుడే దీక్ష మాగిసినట్టుగా భావించాలని అన్నారు. అనంతరం వచ్చిన స్వాములకు మహా అన్నాదాన వితరణ



చేశారు. అన్నదానానికి సహకరించిన చకిలేలా నాగరాజు కుటుంబం, వారి కుమారుడు మణిరాజ్, సీనియర్ గురుస్వామి కొనుగంటి కృపాకర్ రాజు, గాయకుడు పాపయ్య, సీనియర్ స్వాములు, కన్నె స్వాములు పాల్గొన్నారు. భక్తులు ఆలయ ప్రాంగణం అంతా భక్తి పారవశంతో నిండిపోయింది. కన్నె స్వాములు సాక్షాత్తు అయ్యప్ప స్వరూపంగా భావిస్తూ స్వాముల కుటుంబ సభ్యులు బంధువులు తదితరులు హాజరయ్యారు.

# స్నేహితుల కుటుంబాలకు సహకారం



**తొర్రూరు, డిసెంబర్ 10, ప్రభావార్త**
ఆపద బాధలో ఉన్న మిత్రుల కుటుంబాలకు మేమున్నామనే భరోసానిస్తూ ఇతోదికంగా ఆర్థిక సహకారం అందించడంలో ఆత్మసంతృప్తి ఉంటుందని హరిపిరాలకు చెందిన టీచర్ రాయిపెల్లి యాకయ్య అన్నారు. 1991 లో పదవ తరగతి చదువుకున్న మిత్రులు కలిసి ఇలాంటి సహకారం అందిస్తామని అన్నారు. ఈ మధ్యలో అనారోగ్యంతో భర్తను కోల్పోయిన అల్లంకి పద్మ కుటుంబానికి అదేవిధంగా అనారోగ్యంతో కోట వెంకటేశ్వరు ,, నాన్న మరణించగా వారిద్దరి కుటుం బాలను పరామర్శించి కీ.శే అల్లంకి దయాకర్‌కి, కీ.శే. కోట రాములకు శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహకారం అందించడం జరిగిందన్నారు. 30 సంవత్సరాల కలిసి చదువుకున్న అందరం కూడా కుటుంబ సమేతంగా ఆనందంగా గడపాలని ఆకాం క్షతో అందరం కలిసి కష్టసుఖాలు పంచుకుంటు న్నామని తెలిపారు. ఇదే స్ఫూర్తిని భవిష్యత్ లో కూడా కొనసాగిస్తామని అన్నారు. ఆర్థిక సహకారం అందించిన వారిలో రాయిపెల్లి యాకయ్య కోట కనకయ్య, కొదునూరు వెంకటేశ్వర్లు, దూలం ఎల్లయ్య, గోనే వెంకట్‌రెడ్డి, తోట రామ్మూర్తి, మాశెట్టి సురేష్ బాబు, బుదారపు రమేష్, యెన్నం సదాకర్, కూరపాటి దేవేశ్వర్, దూకుంట్ల శ్రీనివాస్, మిట్టకోల రాంబాబు, రావుల హరిత, ఉషశ్రీ, తోట జయమ్మ, కస్తూరి రమ, తమ్మి ఉమారాణి

## దేవాదాయశాఖ మంత్రిని కలిసిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు

**జఫర్‌గడ్, డిసెంబరు 10 ప్రభాతవార్త :**
జఫర్‌గడ్ మండకేంద్రానికి చెందిన స్టేషన్‌ఘన్‌పూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మంచాల ఎల్లయ్య రాష్ట్ర అటవీశాఖ, దేవాదాయశాఖ మంత్రి కొండాసురేఖను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా మంత్రి సురేఖ కృషితో రాష్ట్రంలోనే ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధి పథంలో దూసుకపోతుందని ఎల్లయ్య ఆశాభావం వ్యక్తంచేశారు. అంతేగాకుండా మండల అభివృద్ధికి సహకరించాలని కోరడం జరిగిందని తెలిపారు.



## ఎమ్మెల్యే యశస్వినిరెడ్డికి స్వాగతంపలికిన మండలనాయకులు

**దేవరుప్పుల, డిసెంబరు 10 ప్రభాతవార్త :**
దేవరుప్పుల మండలపార్టీ అధ్యక్షుడు పెద్దికృష్ణమూర్తి ఆధ్వర్యంలో పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి మొదటిసారిగా నియోజకవర్గానికి రావడంతో కార్యకర్తలు, నాయకులతో కలిసి మండలపార్టీ అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి అప్పిరెడ్డిపల్లిలో పూలమాలలు, శాలువాలతో ఘనస్వాగతం పలికారు. ఈకార్యక్రమంలో పానుగంటి కృష్ణ, యాక్వామి, అనిల్, నిఖిల్, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.



## పాలకుర్తి ప్రజల రుణం తీర్చుకుంటా..

**-ఎర్రబెల్లి ఎన్ని జిమ్మిక్కిలు చేసిన పాలకుర్తి ప్రజలు కాంగ్రెస్ వైపే**

**-పాలకుర్తిని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా**

**-ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**



**తొర్రూరు, డిసెంబర్ 10, ప్రభాతవార్త,**
భారీ మెజార్టీతో గెలిపించిన పాలకుర్తి నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకుంటానని, రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఆదర్శ నియోజక వర్గంగా తీర్చిదిద్దుతానని పాలకుర్తి శాసన సభ్యులు యశస్విని రెడ్డి అన్నారు. ఆదివారం పాలకుర్తి ఎమ్మెల్యేగా గెలిచి మొట్టమొదటి సారిగ తొర్రూరు పట్టణ కేంద్రానికి విచ్చేసిన సందర్భంగా మున్సిపల్ కౌన్సిలర్లు తూనం రోజా ప్రభుదాస్, నర్యూటి గజానంద్‌ల ఆధ్వర్యంలో నాయకలు, కార్యకర్తలు భారీ గజమాలతో సత్కరించి ఘన స్వాగతం పలికి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డితో కలిసి యశస్విని రెడ్డి మాట్లాడుతూ పాలకుర్తిలో తనను ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించిన పాలకుర్తి ప్రజలకు రుణపడి ఉంటానని అన్నారు. నియోజకవర్గంలో ఎన్నడు జరగని విధంగా అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. ఎర్రబెల్లి దయాకర్‌రావు ఎన్ని జిమ్మిక్కులు చేసినా పాలకుర్తి, ఓటమి ఎరుగని ధీరుడని గొప్పలు చెప్పుకునే దయాకర్‌రావుకు పాలకుర్తి ప్రజలు తగిన గుణపాఠం చెప్పి చిత్తు చిత్తుగా ఓడించారని, పాలకుర్తి నియోజకవర్గ ప్రజలకు సేవ చేయడానికి వస్తే తమ కుటుంబ సభ్యులను ఎర్రబెల్లి అధికార అహంకారంతో భయభ్రాంతులకు గురి చేశాడని విమర్శించారు. ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందకుండా చేసి సోంత పార్టీ కార్యకర్తలకు మాత్రమే లబ్ధి చేకూర్చిన బిఆర్ఎస్ అరాచక పాలనకు అంతం చేసి ప్రజా పాలనకు పట్టం కట్టి మంచి పాలన చేసే కాంగ్రెస్ పార్టీకి పాలకుర్తిలో ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించిన పాలకుర్తి ప్రజలకు, కాంగ్రెస్ కార్యకర్తలకు సహ కరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ టీపీసీసీ సభ్యుడు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్య నాయక్, తొర్రూరు, పెద్దవంగర మండలాల అధ్యక్షుడు సుంచు సంతోష్, ముద్దసాని సురేష్, ఏఎంసీ మాజీ చైర్మన్ అనుమాండ్ల నరేందర్ రెడ్డి, నాయకులు మేకల కుమార్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సోమ రాజ శేఖర్‌వైస్ ఎంపీపీ శ్యాంసుందర్ రెడ్డి, కౌన్సిలర్లు భూసాని రాము, పెదగాని సోమయ్య, అచ్చిరెడ్డి, అశోక్ రెడ్డి, శ్రావణ్ కుమార్, బాపురెడ్డి, బిక్షం గౌడ్, ఉష, మహేష్, రాజేష్, మల్లేషం, వెంకన్న యాదవ్, గాండ్ల సంజీవ పాల్గొన్నారు.

## నేడు యూడైస్‌పై హెచ్‌ఎంలకు అవగాహాణ

**నెల్లికుదురు, డిసెంబర్ 10, ప్రభాతవార్త**
మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు నేడు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో యూడైస్‌ప్లస్ 2023..24నకు సంబంధించిన అవగాహాణ సమావేశం నిర్వహించనున్నుట్లు ఎంఈఓ గుగులోతు రాము తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, జిల్లా పరిషత్, కెజిబివి, మోడల్‌స్కూల్, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు చెందిన ఎచ్‌ఎంలు విధిగా హాజరుకావాలన్నారు. ఈ కార్యక్రమం నేడు ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు యూడైస్‌ప్లస్‌పై కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి హాజరయ్యేవారు 2022..23 విద్యాసంవత్సరం యూడైస్‌ప్లస్ క్యాప్చర్ ఫార్మెట్‌తోపాటు ట్యాబ్‌లను వెంటతెచ్చుకుని, సకాలంలో హాజరుకావాలని తెలిపారు.

# గోదావరి ఒడ్డున డంప్ యార్డ్‌తో నిండిపోయిన చెత్త

- ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలు
- ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్



గోదావరిఖని, ప్రభాతవార్త.

గోదావరి నది బొడ్డున చెత్త గుట్టల్లాగా ఏర్పడి ప్రజల ప్రాణాలకు హాని కలుగుతుందని, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ నాయకులు మద్దెల దినేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామగుండం నగర పాలక సంస్థలోని 50 డివిజన్లలో సుమారు 3 నుంచి 4లక్షల వరకు జనాభా ఉన్నప్పటికీ 93 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణం కలిగిన నగర పాలక సంస్థలో రోజుకు 115 మెట్రిక్ టన్నుల చెత్త సేకరణ జరుగుతుందని అన్నారు. అయితే నగరంలోని చెత్తను గోదావరి నది ఒడ్డున తీసుకెళ్లి డంపింగ్ చేస్తున్నారని, దీని వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ, అనారోగ్యానికి గురవుతున్నారని ఆవేదన చెందుతూ కార్పొరేషన్ అధికారుల తీరుపై మద్దెల దినేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటి కైనా సింగరేణి యాజమాన్యం, రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో ఖాళీ స్థలాన్ని చెత్త కోసం, డంపింగ్ యార్డ్ కోసం పరిశీలించి, నగర శివారులో ఏర్పాటు చేయాలని ఎఫ్‌ఎఫ్‌బీఎస్ నేత దినేష్ డిమాండ్ చేశారు.

# సింగరేణిలో ఏఐటియుసి హయాంలోనే హక్కులు సాధించాం

- చారిత్రాత్మక పోరాటాలు చేసి జాతీయ స్థాయిలో ప్రత్యేక ఒప్పందాలు చేసాం
- త్యాగధనులు నిర్మించిన చరిత్ర కలిగిన ఎర్ర జెండా యూనియన్
- గెలుపు కోసం సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చిన ఏఐటియుసి అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య

గోదావరిఖని, ప్రభాతవార్త.






సుదీర్ఘ చరిత్ర కలిగిన సింగరేణి కాలరీస్ సంస్థలో అనేక పోరాటాలు చేసి, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో కార్మికులకు ప్రత్యేక హక్కులు సాధించిన చరిత్ర కలిగిన కార్మిక సంఘం ఏఐటియుసి అని ఆ సంఘం అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య అన్నారు. పారిశ్రామిక రంగంలో ఒక పరిశ్రమలో లాభాలు వస్తే అందులో కార్మికులకు వాటా ఇవ్వాలని ఒప్పందం చేసుకొని సింగరేణిలో చారిత్రాత్మక ఒప్పందం చేసింది ఏఐటియుసి అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అని ఆయన తెల్పి చెప్పారు. సింగరేణిలో త్యాగధనులు నిర్మించిన సంఘం చరిత్ర కలిగిన యూనియన్ ఏఐటి యుసి గెలుపు కోసం సైనికుల్లా పని చేయాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూని యన్ ఏఐటియుసి అధ్య క్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ పిలుపు నిచ్చారు. ఆదివారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్‌లో జరిగిన ఏఐటియుసి ఆర్జీ 1 జనరల్ బాడీ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ సింగరేణిలో దీపావళి బోనస్, లాభాల్లో వాటా, పెన్షన్, రఘునాథ రెడ్డి అవార్డు ద్వారా ఎక్కువ క్యాటగిరి లాంటి విశిష్టమైన హక్కులు సాధించిన చరిత్ర సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసికి ఉందని వారు అన్నారు. సింగరేణిలో యాక్టింగ్ క్లర్కుల పర్మినెంట్, ఎస్‌డిఎల్ ఆపరేటర్లకు క్యాటగిరి పెంచి ఏరియర్స్ ఇప్పించిన ఘనత ఏఐటియుసిదేనని తెలిపారు. సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలు లేనప్పుడే లెక్క లేనన్ని హక్కులు సాధించడంతోపాటు కార్మిక శ్రేయస్సు కోసం విరామమెరుగక నిరంతరం పాటుపడిన యూనియన్ ఏఐటియుసి మాత్రమేనని వారు ఉద్ఘాటించారు. సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలు వాయిదా వేయడానికి సహకరించిన సంఘాలు ఏ విధంగా ఓట్లడుగుతారని వారు విమర్శించారు. న్యాయస్థానం ద్వారా తీర్పు వెలువరించిన యూనియన్ ఏఐటియుసికే కార్మిక వర్గం చుక్క గుర్తుపైన అధిక సంఖ్యలో ఓట్లేసి గుర్తింపు సంఘంగా గెలిపించాలని వారు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వంతో, యాజమాన్యంతో పోరాడే సంఘం ఏఐటియుసి గెలిస్తేనే కార్మికులకు మేలు జరుగుతుందని, అవినీతికి ఆస్కారం లేకుండా నీతిగా, నిజాయితీగా కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు. ఏఐటియుసి ఆర్జీ 1 బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోశం అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, నాయకులు గౌతం గోవర్ధన్, కె.కనకరాజు, కన్నం లక్ష్మీనారాయణ, రంగు శ్రీనివాస్, సంకె అశోక్, మాధన మహేష్, మద్దెల దినేష్, ఆయా గనులు, డిపార్ట్‌మెంట్లు, ఓసిపి 5లకు చెందిన కార్యదర్శులు, ఆఫీస్ బేరర్స్, కార్యకర్తలు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మంత్రి శ్రీధర్‌బాబును కలిసిన కాంగ్రెస్ నాయకులు



ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర ఐటి, పరిశ్రమల, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును శనివారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలి శారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి, మంత్రిగా నియమితులైన సందర్భంగా శుభా కాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం పల్లి వార్డు సభ్యులు గుడివెనక ప్రసాద్, నాయకులు జంబోజు రాఘవాచారి, జంబోజు నందు, దొమ్మటి రాజేందర్, ఎండి.అప్సర్ తదితరులున్నారు.

# మంత్రి శ్రీధర్‌బాబును కలిసిన ఖమ్మంపల్లి సర్పంచ్ దంపతులు

ముత్తారం, ప్రభాతవార్త.



రాష్ట్ర ఐటి, పరిశ్రమల, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును హైదరా బాద్‌లో ముత్తారం మండలం ఖమ్మంపల్లి సర్పంచ్ సముద్రాల రమేష్, ఆయన సతీమణి సింగల్ విండో డైరెక్టర్ సముద్రాల వాణి ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలు వా కప్పి, పూలబొకే అందజేసి సన్మానించి, మంత్రిగా నియ మితులైన సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. మంథని నియోజక వర్గంలో 5 సార్లు కాంగ్రెస్ పార్టీ నుంచి వరుస విజయాలు సాధించి మరోసారి మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంథని నియోజక వర్గంలో భారీ మెజారిటీతో ఎమ్మెల్యేగా గెలుపొందారని, రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని వారు ఆకాంక్షించారు. అలాగే ములుగు ఎమ్మెల్యే, మంత్రి దనసరి సీతక్కను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ కలిసి పూలబొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# స్టాండర్డ్ డైజేషన్ కమిటీ సభ్యులుగా యాదగిరి సత్తయ్య

గోదావరిఖని, ప్రభాతవార్త.

దేశ వ్యాప్తంగా బొగ్గు గని కార్మికుల సమస్యలపై చర్చించే అత్యంత ప్రాధాన్యత కలిగిన వేదికైనా స్టాండర్డ్ డైజేషన్ కమిటీ సభ్యులుగా సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్యను నామినేట్ చేసినట్లు స్టాండర్డ్‌డైజేషన్ కమిటీ ఆన్ సేఫ్టీ బోర్డు బిఎంఎస్ జాతీయ బొగ్గు పరిశ్రమల ఇన్‌ఛార్జి, సిఎంపిఎఫ్ ట్రస్టీ బోర్డు సభ్యులు కొత్తకాపు లక్ష్మారెడ్డి గోదావరిఖనిలోని సిఇఆర్ క్లబ్‌లో జరిగిన సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల నిర్వహణ సన్నాహక సమావేశంలో ప్రకటించారు. సింగరేణి చరిత్రలో స్టాండర్డ్‌డైజేషన్ కమిటీలో ఇప్పటి వరకు అవకాశం లేదని, సింగరేణి నుంచి యాదగిరి సత్తయ్య మాత్రమే ఉన్నారని, సింగరేణి కార్మికుల సమస్యలకు పరి ష్కారం కోసం ఉప యోగించుకోవాలని కా ర్మిక ప్రతినిధులకు తెలియజేశారు. సింగ రేణి నుంచి అత్యధిక ప్రాధాన్యత కల్పించి స్టాండర్డ్ డైజేషన్ కమిటీ సభ్యులుగా యాదగిరి సత్తయ్యను నియమించడం పట్ల సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ కేంద్ర కమిటీ తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# ఛార్జీల్లేని ప్రయాణం... మహిళా సాధికారతకు సంకేతం

- వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

వేములవాడ, ప్రభాతవార్త.



మహాలక్ష్మి పథకం పేరిట కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశ పెట్టిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ కార్యక్రమాన్ని ఆదివారం స్థానిక బస్టాండ్‌లో ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ఉచిత బస్సు సౌకర్యం మహిళా సాధికారతకు ఒక సంకేతమని, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పించి, వారికి సముచిత స్థానం కల్పించామని అన్నారు. గత పాలకులు పేద ప్రజల సంక్షేమాన్ని విస్మరించారని, మా ప్రభుత్వం పేదలను అక్కున చేర్చుకుంటుందని తెలిపారు. మా ప్రభుత్వ హయాంలో అభివృద్ధి, సంక్షేమాలను ఏక కాలంలో సమన్వయంతో ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు.

# ఆర్టీసి బస్సు ఉచిత ప్రయాణాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి**

*పరకాల, డిసెంబర్ 10, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రంలో మహిళలందరు ఆర్టీసి బస్సు ఉచిత ప్రయాణాన్ని సద్వినియోగం చేసుకోవాలని పరకాల శాసన సభ్యుడు రేవూరి ప్రకాష్‌రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక కాంగ్రెస్ మేనిఫెస్టో ఆరు గ్యారంటీలలో ఒకటైనటువంటి మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఆర్టీసి ఉచిత ప్రయాణాన్ని ఆదివారం పరకాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ఆవరణంలో జెండా ఊపి ప్రారంభించారు. ఉచిత రవాణా వసతిని అందుబాటులోకి తేవడం పట్ల మహిళలు హర్షాతిరేకాలు వెలిబుచ్చుతూ ప్రభుత్వానికి జై కాంగ్రెస్... జైజై జోనియామ్మ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా



ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇక నుంచి ఒక్కటొక్కటిగా ఆరు గ్యారంటీల అమలు జరుగుతుందన్నారు. మహిళలందరు ఉచిత ప్రయాణాన్ని సద్విని యోగం చేసుకోవాలన్నారు. దీనిపై తమ వద్ద ఆధార్ కార్డు లాంటి గుర్తింపు కార్డు ఉంటే సరిపో తుందన్నారు. వయసుతో నిమిత్తం లేకుండా మహిళలు, బాలికలు, యువతులు తెలంగాణ వ్యాప్తంగా ఉచితంగా ప్రయాణం చేయ వచ్చని తెలిపారు. ట్రాన్స్‌జెండర్లకు కూడా ఉచిత రవాణా వసతి వర్తిస్తుందన్నారు. తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ రాష్ట్ర ప్రజలకి అన్ని ఇస్తుందన్నారు. రాజీవ్‌ఆరోగ్యశ్రీ పథకం పరిమితిని ప్రభుత్వం రూ.5లక్షల నుండి రూ.10లక్షలకు పెంచింద న్నారు. ప్రతి నిరుపేద కుటుంబానికి పదిలక్షల రూపాయల వరకు విలువ చేసే వైద్య సేవలను ఈ పథకం ద్వారా ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. ఆర్టీసి వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సులో ఉచిత ప్రయాణ సదుపాయం అందు బాటులోకి వచ్చింద న్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి తక్కల్లపెల్లి స్వర్ణలత, కౌన్సిలర్ పంచగిరి జయమ్మ, ఆర్టీసి డీఎం, పట్టణ మండల అధ్య క్షులు కొయ్యడ శ్రీనివాస్, కట్కూరి దేవేందర్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాలకుర్తి ప్రజల రుణం తీర్చుకోలేం

**మొదటి పేజి తరువాయి :**

చేరుకోగా ఆలయ అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలుకగా సోమేశ్వరలక్ష్మీనరసింహస్వామికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం పూజారులు ఆశీర్వచనం అందించారు. అనంతరం పాలకుర్తిలో కాంగ్రెస్‌ప్రభుత్వం ప్రవేశపెట్టి ఆరు గ్యారంటీ పథకాలలోని ఆరోగ్యశ్రీ పథకం, మహిళలకు ఉచిత బస్సుప్రయాణం కార్యక్రమాలను ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి ప్రారంభించారు. అనంతరం పాలకుర్తిలో ఏర్పాటుచేసిన భారీ బహిరంగ సభలో ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి ఝాన్సీ రెడ్డిలు భావోద్వేగంగా మాట్లాడారు.

**- నా గెలుపు ప్రజలందరి గెలుపు..: ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి**

నా గెలుపు ప్రజలందరి గెలుపు అని, అందరి కృషివల్లే ఈగెలుపు సాధ్యమైందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో రెండు



గ్యారంటీలను ప్రారంభించ కున్నామని, ఇక మిగతా హామీలను కూడా త్వరలోనే నెరవేర్చుకుంటామన్నారు. మాకు ఓట్లువేసిన ప్రతీ ఒక్కరిని గుర్తుపెట్టు కుంటామని, ఎవరైనా ఏ సమయంలోనైనా తమను కలవ వచ్చునని, ఈరోజు నేను ఇక్కడ ఉన్నాను అంటే అందుకు కారణం మా అత్తమ్మ ఝాన్సీ రెడ్డి అన్నారు. ఝాన్సీ రెడ్డి ఎమ్మెల్యే కావల్సి ఉండేదని కానీ అనేక కారణాల వల్ల నన్ను మీరంతా ఎన్నుకున్నారని మీ రుణం ఏమిచేసినా తీర్చుకోలేము అన్నారు. మీరంతా అండగా ఉండడం వల్లే అమెరికాలో ఉండాల్సిన మేము మీ మధ్య ఉన్నామని, మీకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు మాత్రమే కాదని, మేము ప్రత్యేకంగా ఇచ్చిన హామీలను సైతం



నెరవేరుస్తామని హామీ ఇస్తున్నామన్నారు.

**- అత్తా కోడళ్లం మాత్రమే కాదు.. పాలకుర్తి సమ్మక్క సారలమ్మ లం..: నియోజకవర్గ ఇన్‌చార్జి ఝాన్సీరెడ్డి**

పాలకుర్తి ప్రజలకు ఇవ్వాళ నిజమైన స్వాతంత్ర్యం వచ్చిందని, దేశానికి ఆగస్టు 1947లో వస్తే పాలకుర్తి ప్రజలకు మాత్రం డిసెంబరు 2023న వచ్చిందన్నారు. పాలకుర్తి ప్రజలు గెలిచారని, అంతా కష్టపడి యశస్వినిరెడ్డిని గెలిపించుకున్నారని, మీ మీద నమ్మకం ఉంచి గెలిపించి ఈరోజు వేదిక మీద నిలబెట్టిన ప్రజలందరికి పాదాభివందనం తెలిపారు. రాష్ట్రమంతా ఈరోజు పాలకుర్తివైపు చూస్తుందని, అంత భారీ గెలుపును భారీ మెజార్టీని ఇచ్చిన పాలకుర్తి గడ్డ చైతన్యం, పౌరుషాలకు అడ్డా అని, మీకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటామన్నారు. మేము అత్తాకోడళ్లం మాత్రమే కాదని, పాలకుర్తి సమ్మక్క సారలమ్మ లం అని, రాజకీయ కురుక్షేత్రంలో కౌరవులను ఓడించిన విధంగా పాండవుల మాదిరిగా పనిచేశాం ఆనాటి సిపాయుల తిరుగబాటులో లాగా నేను ఝాన్సీగా నిలబడినట్లు తెలిపారు. నాకు పాలకుర్తి ప్రజలే అండఅని గత పదిహేన్నేళ్లుగా జరిగిన అభివృద్ధికి మించి ఈ ఐదేళ్లలో అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. ఈసందర్భంగా పాలకుర్తి ప్రజలకు శుభాకాంక్షలు తెలియచేశారు. కార్యక్రమంలో జనగామ జిల్లా అడిషనల్ కలెక్టర్, జిల్లా వైద్యాధికారి ఆయా శాఖల అధికారులు,





కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జిలు, బ్లాక్ కాంగ్రెస్ అధ్య క్షులు, మండల పార్టీ అధ్యక్షులు, నియోజకవర్గ వ్యాప్తంగా తరలి వచినచన ఆయా గ్రామ పార్టీల అధ్యక్ష, కార్యకర్తలు, ముఖ్య నాయకులు, యువకులు, యశస్వి నిరెడ్డి, ఝాన్సీ రెడ్డి అభి మానులు

# మంత్రి కొండా సురేఖను కలిసిన కాంగ్రెస్ నాయకులు

**బొందివాగు నాలా సమస్యపై వినతి పత్రం**

*ప్రభాత వార్త ప్రతినిధి, వరంగల్*

తెలంగాణ రాష్ట్ర పర్యావరణ అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మురళీధర్‌రావును జిల్లా కాంగ్రెస్ నాయకులు మర్రి రవీందర్ ఆధ్వర్యంలో ఆదివారం కలిశారు. ఈ సందర్భంగా ఇటీవలే తెలంగాణ రాష్ట్ర పర్యావరణ అటవీ, దేవాదాయ శాఖ మంత్రిగా కొండా సురేఖ పదవి బాధ్యతలు చేపట్టగా వారిని హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. అనంతరం తమ 28వ డివిజన్‌లో ఉన్న బొందివాగు నాలా సమస్యపై వినతి పత్రం అందజేశారు. గతంలో వరదలు వచ్చినపుడు బొందివాగు నాలా పొంగి 28వ డివిజన్‌లోని అనేక కాలనీలు మునిగి నిరాశ్ర యులు కావడమే కాక నిత్యావసర వస్తు వులతో పాటు అపారమైన ఆస్తినష్టం కూడా జరి గిందని వినతి పత్రంలో



పేర్కొన్నారు. గతంలో ఈ సమస్యపై వాగు కరకట్ట నిర్మాణం కోసం ప్రభుత్వం 158 కోట్ల రూపాయలు మంజూరీ చేసిందన్నారు. అనంతరం ఆ పనులు ప్రారంభం కాకుండానే డబ్బులు తిరిగి ప్రభుత్వానికి వెళ్లాయని తెలిపారు. మళ్లీ ఆ నిధులను మంజూరు చేసి బొందివాగు కరకట్ట పనులు

## రేపటి నుండి ప్రజావాణి యధాతదం

*ప్రభాతవార్త- సుబేదారి:*

ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల విభాగం రేపటి నుండి సోమవారం ఐడీఓసీలో కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ సిక్తపట్నాయక్ అన్నారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్విని యోగం చేసుకోవాలని రాష్ట్ర శాసన సభ ఎన్నికల ప్రక్రియ ముగిసినందున ప్రజావాణి కార్యక్రమం తిరిగి యధావిధిగా కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు.

## బాల కార్మికులు లేని జిల్లాగా రూపొందించాలి

**జిల్లా విద్యాశాఖ అధికారి జి. పాణిని**

*ములుగు, డిసెంబర్ 11, ప్రభాతవార్త :*

డిసెంబర్ 11 వ తేదీ నుండి 1 వ జనవరి తేదీ వరకు ములుగు జిల్లాలో 6 సంవత్సరాల నుండి 19 సంవత్సరాల వయసు కలిగిన బడి బయట పిల్లలను గుర్తింపు సర్వే జరుగుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి జి. పాణిని తెలిపారు. ఈ సర్వేను కాంప్లెక్స్ రిసోర్స్ పర్సన్‌లు తమ కాంప్లెక్స్ పరిధిలోని ఆవాస ప్రాంతాల్లో నిర్వహించాలని అన్నారు. నెల రోజుల పాటు ఒక ప్రణాళిక ప్రకారం తమ కాంప్లెక్స్ పరిధిలోని ఆవాస ప్రాంతాల్లోని ప్రతీ గృహం ను సందర్శించి బడి బయట పిల్లలు ఎవరైనా ఉంటే వారి వివరాలు సేకరించాలని సూచించారు. 6–14 సంవత్సరాల వయసు కలిగిన పిల్లలను గుర్తించిన వెంటనే వారి వివరాలు అదే రోజు ప్రభంద్ పోర్టల్ లో నమోదు చేసి, ఆ పిల్లలకు అందుబాటులో గల పాఠశాలలో చేర్పించాలని చెప్పారు. 15–19 సంవత్సరాల వయసు కలిగిన బడి బయట పిల్లలు ఉన్నట్లయితే వారిని ఓపెన్ స్కూల్ పద్ధతిలో వారిని నమోదు చేయాలని కోరారు. పనిచేసే ప్రదేశాలలో తప్పని సరిగా సర్వే చేసి ఆ ప్రదేశాలలో బడి వయసు పిల్లలు ఎవరైనా ఉన్నట్లయితే వారి యాజమాన్యానికి విద్యా హక్కు చట్టం, బాల కార్మిక నిర్మూలన చట్టం గురించి అవగాహన కల్పించి పిల్లలను తమ పాఠశాలలో చేర్పించాలని అన్నారు. మండల విద్యాశాఖ అధికారులు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఈ కార్యక్రమాన్ని నిరంతం పర్యవేక్షించి ప్రతీ రోజు సమా చారాన్ని జిల్లా విద్యాశాఖ అధి కారికి అందజేయాలని ఆయన తెలిపారు.

## ఎమ్మెల్యే దంపతులను మర్యాదపూర్వకంగా కలిసిన డిఎస్పి,సిఐ

*మహబూబాబాద్,డిసెంబర్10,ప్రభాతవార్త*



మహబూబాబాద్ ఎమ్మెల్యేగా ఎన్నికైన భూక్య మురళినాయక్‌ను ఆదివారం పార్టీ క్యాంపు కార్యాలయంలో డిఎస్పి సత్యనారాయణ, సిఐ సతీష్‌లు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పోలీస్ బృందం ప్రభుత్వానికి సహకరించి అభివృద్ధిలో భాగం కావాలన్నారు. నియోజక వర్గంలో శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా చూడాలని కోరారు.

## రాష్ట్రంలో అడవులు, పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తా

**మొదటి పేజి తరువాయి :**

సచి వాలయం నాలుగో అంతస్తులో ఉన్న కార్యాల యంలో రూమ్ నెంబర్ 410లో పూజలు చేసి బాధ్య తలు స్వీకరించ బోతున్న సందర్భంగా అటవీ సంరక్షణ ప్రధాన అదికారి (పిసిసిఎఫ్ అండ్



హెచ్‌వోఎఫ్‌ఎఫ్) ఆర్.ఎం.డోబ్రియాల్‌తో పాటు ఇతర ఉన్నతాదికారులు ఆమె నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో పర్యవరణం, అడవుల రక్షణఖు పచ్చదనం మరింతగా పెంచేందుకు కలిసికట్టుగా పనిచేస్తామని ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ వెల్లడించారు. అంతకు ముందు, దేవాదాయ శాఖ కమీషనర్ అనిల్‌కుమార్ ఇతర అధికారులు, పండితులు మంత్రి దంపతులను కలిసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.